
# Sathpath
# సత్‌పథ్

SPIRITUAL LIFE SOCIETY®
(A Mission of Shri Ramchandra)

ఆధ్యాత్మిక జీవన సమాజం
(ఎ మిషన్ ఆఫ్ శ్రీరాంచంద్ర)

In House Magazine for Internal Circulation on occassion of Student, Youth & Parent Programme

The Divine Master
**BABUJI MAHARAJ**
The Founder of THE MISSION
& The System Sahaj Marg

సహజమార్గ సాధనా విధానం &
మిషన్ వ్యవస్థాపకులు,
దివ్య గురుదేవులైన
**శ్రీ బాబూజీ మహరాజ్**

## ప్రార్థన


ఓ నాథా! నీవే మానవ జీవితమునకు లక్ష్యము.
మా కోరికలు మా ఉన్నతికి ప్రతిబంధకములై ఉన్నవి.
నీవే మా ఏకైక స్వామివి మరియు ఇష్టదైవము.
నీ సహాయము లేనిదే నిన్ను పొందుట అసంభవము.

# Student, Youth & Parent Programme
## (For Real Education & Real Personality)




వ్యక్తి ప్రవర్తనలో మార్పును తీసుకురాని విద్య, దయా దానగుణాల్ని, ధైర్య సాహసాల్నీ అలవరచలేని విద్య - విద్యగా పరిగణింపబడదు. వ్యక్తికి స్వావలంబన చేకూర్చేదే నిజమైన విద్య. - స్వామి వివేకానంద

జీవన పోరాటాన్ని ఎదుర్కొనే సామర్థ్యాన్ని ఇవ్వగలిగేది, సౌశీల్యాన్ని పెంచేది, లోకోపకారం చేసే బుద్ధిని ప్రసాదించేది, సింహసదృశ్యమైన ధైర్యాన్నిచ్చేది నిజమైన విద్య. - స్వామి వివేకానంద



హృదయానికి విద్య నేర్పకుండా మనస్సు (మైండ్)కు నేర్పిన విద్య విద్యే కాదు. - అరిస్టాటిల్

"Educating the Mind without educating the heart is no education at all" - Aristotle




"Try not to become a person of success But, try to become a person of Value"
-Albert Einstein



వెలుగుతున్న దీపమే వేలాది దీపాలను వెలిగించగలదు.
- రవీంద్రనాథ్ ఠాగూర్

హృదయవిద్యే - సంపూర్ణవిద్య (సంపూర్ణ వ్యక్తిత్వం) ...... (Contd. page no.19 B/W)















The Publication Committee :
**Smt. Jaya Murthy**, Co-Ordinator
**Sri Jaya Ram**
**Sri Reddam Naidu, AKP**
**Sri M. Ramesh**
**Sri Hari Prasad**

# 51st Founders Day Celebrations

On 24th, 25th & 26th December, 2021

**SPIRITUAL BHANDARA**











51st Founders Day Celebrations

On 24th, 25th & 26th December, 2021

## SPIRITUAL BHANDARA













# 51st Founders Day Celebrations

On 24th, 25th & 26th December, 2021

**SPIRITUAL BHANDARA**



శ్రీ భావన





శ్రీకృష్ణ గ్రామర్









# 51st Founders Day Celebrations

On 24th, 25th & 26th December, 2021

SPIRITUAL BHANDARA

Akshara

















# 51st Founders Day Celebrations

On 24th, 25th & 26th December, 2021

**SPIRITUAL BHANDARA**



















# 51st Founders Day Celebrations

On 24th, 25th & 26th December, 2021

**SPIRITUAL BHANDARA**















## *Student, Youth Programme* - Dt.19-11-21

**శ్రీ కాశ్యప్ విద్యానికేతన్** (విశాఖపట్నంలో గల మన ధ్యానకేంద్రాల్లో ఒకటి)
స్టూడెంట్లకు రెగ్యులర్ మెడిటేషన్ క్లాసులు జరుపబడుచున్నవి.















# Student, Youth Programme - Dt.22-12-21

**భావనా స్కూల్** (విశాఖపట్నంలో గల మన ధ్యానకేంద్రాల్లో ఒకటి) స్టూడెంట్లకు రెగ్యులర్ మెడిటేషన్ క్లాసులు జరుపబడుచున్నవి.

















# *Student, Youth Programme* - Dt.23-12-21

**KIDZ** MVP (విశాఖపట్నంలో గల మన ధ్యానకేంద్రాల్లో ఒకటి)
స్టూడెంట్లకు రెగ్యులర్ మెడిటేషన్ క్లాసులు జరుపబడుచున్నవి.















Akshara
ENGLISH MEDIUM SCHOOL

## *Student, Youth Programme* - Dt.23-11-21

**అక్షర స్కూల్** (విశాఖపట్నంలో గల మన ధ్యానకేంద్రాల్లో ఒకటి)
స్టూడెంట్లకు రెగ్యులర్ మెడిటేషన్ క్లాసులు జరుపబడుచున్నవి.



SERVICE IS BETTER THAN SERVED ★ SPIRITUAL LIFE SOCIETY ★

H.O. : Visakhapatnam, A.P.

# SPIRITUAL LIFE SOCIETY®

*(A Mission of Shri Ramchandra)*

**ఆధ్యాత్మిక జీవన సమాజం**

(ఎ మిషన్ ఆఫ్ శ్రీరామచంద్ర)

For Children & Youth
Be a Leader & a Winner
SKY is the LIMIT










# *Spiritual Bhandara* ఆధ్యాత్మిక భాండారా

## Founders Day Celebrations, TTD Kalyana Mandapam, VSP - 24, 25, 26th Dec 2017








## *Spiritual Bhandara* Babuji's Birthday, Anakapalli - 30th April 2018 ఆధ్యాత్మిక భాండారా

(డా॥ రావుగోపాలరావు కళాక్షేత్రం)



















# *Student, Youth Programme* - 30 the April 2019

**With MEK Fame (the First who could reach one core Qution.) Mr.Amarnsdh Sadasivuni & Mrs Rohitha Amarnadh. Abhyasise of our Mission... conducted Quiz program @ T.T.D. Kalyana Mandapam, Vishkhapatnam, the eve of Founder's Day Celebration of Divine Gurudev Babuji. Asst by Mr.Sreenadh Sadashivuni & Mrs.Charita Sreenadh and also Mr.Lingaraju .P & Mrs. Bhaghya Lingaraju also Abhyasise of our Mission... assisted in conducting Quiz program by Mr.Amarnadh.**

















# Student, Youth Programme

## 30 the April 2019 @ T.T.D. Kalyana Mandapam

















### వ్యక్తిత్వ వికాసం ధ్యానంతోనే సాధ్యం

# Student, Youth Programme

30 the April 2019 @ T.T.D. Kalyana Mandapam



The Winner of the Qize Compitetion.
The First Prize is TAB goes to







## వ్యక్తిత్వ వికాసం ధ్యానంతోనే సాధ్యం









# Student, Youth Programme

30 the April 2019 @ T.T.D. Kalyana Mandapam











# Students, Youth Programme

On 23rd December 2018 @ T.T.D. Kalyana Mandapam, Visakhapatnam









Our Hon'ble MLC - Sri P.V.N. Madhav was attended as Chief Guest for Student & Youth Programme on 23rd December 2018














## ధ్యానంతోనే మానసిక ఆరోగ్యం



ధ్యానంతోనే మానసిక ఆరోగ్యం

# 48th Founders Day Celebrations

On 24th & 25th December 2018 @ T.T.D. Kalyana Mandapam, Visakhapatnam
























Our Hon'ble MLA of Visakhapatnam East - Sri V. Ramakrishna Babu was attended as Chief Guest for 48th Founders Day Celebrations on 23rd Dec.18




Sathpath సత్‌పథ్

SPIRITUAL LIFE SOCIETY®
(A Mission of Shri Ramchandra)

ఆధ్యాత్మిక జీవన సమాజం
(ఎ మిషన్ ఆఫ్ శ్రీరాంచంద్ర)

In House Magazine for Internal Circulation on occassion of Student, Youth & Parent Programme



The Divine Master
**BABUJI MAHARAJ**
The Founder of THE MISSION
& The System Sahaj Marg

సహజమార్గ సాధనా విధానం &
మిషన్ వ్యవస్థాపకులు,
దివ్య గురుదేవులైన
**శ్రీ బాబూజీ మహరాజ్**


**ప్రార్థన**

ఓ నాథా! నీవే మానవ జీవితమునకు లక్ష్యము.
మా కోరికలు మా ఉన్నతికి ప్రతిబంధకములై ఉన్నవి.
నీవే మా ఏకైక స్వామివి మరియు ఇష్టదైవము.
నీ సహాయము లేనిదే నిన్ను పొందుట అసంభవము.

The Publication Committee :
*Smt. Jaya Murthy,* Co-Ordinator
*Sri Jaya Ram*
*Sri Reddam Naidu, AKP*
*Sri M. Ramesh*
*Sri Hari Prasad*

# *Student, Youth & Parent Programme*

## *(For Real Education & Real Personality)*




వ్యక్తి ప్రవర్తనలో మార్పును తీసుకురాని విద్య, దయా దానగుణాల్ని, ధైర్య సాహసాల్నీ అలవరచలేని విద్య - విద్యగా పరిగణింపబడదు. వ్యక్తికి స్వావలంబన చేకూర్చేదే నిజమైన విద్య. - స్వామి వివేకానంద

జీవన పోరాటాన్ని ఎదుర్కొనే సామర్థ్యాన్ని ఇవ్వగలిగేదీ, సౌశీల్యాన్ని పెంచేది, లోకోపకారం చేసే బుద్ధిని ప్రసాదించేదీ, సింహసదృశ్యమైన ధైర్యాన్నిచ్చేదీ నిజమైన విద్య. - స్వామి వివేకానంద




హృదయానికి విద్య నేర్పకుండా మనస్సు (మైండ్)కు నేర్పిన విద్య విద్యే కాదు. - అరిస్టాటిల్

"Educating the Mind without educating the heart is no education at all" - Aristotle



"Try not to become a person of success But, try to become a person of Value"
-Albert Einstein



వెలుగుతున్న దీపమే వేలాది దీపాలను వెలిగించగలదు.
- రవీంద్రనాథ్ ఠాగూర్

### హృదయవిద్యే - సంపూర్ణవిద్య (సంపూర్ణ వ్యక్తిత్వం)

విద్యార్థి అనగా విద్యను అర్థించువాడు. అది అందించేవారు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు. యువతే (విద్యార్థులు) మన భవిష్యత్తు. వారిని సరియైన మార్గంలో నడిపించడం తల్లిదండ్రుల బాధ్యత, ఉపాధ్యాయుల కర్తవ్యం, సమాజంలో మనందరికీ ఉన్న ఏకైక లక్ష్యం. మన కుటుంబం, ఊరు, రాష్ట్రం, దేశం ఆఖరికి ప్రపంచశాంతి, మనుగడ, ప్రగతి, ప్రశాంతజీవనాన్ని మనం, మన పిల్లలకు అందించే "సంస్కారవంతమైన విద్య" పైనే ఆధారపడి ఉంటుంది. అది విద్యార్థి 11 సం॥ల నుండి 17 సం॥ వరకు (అనగా 6 సం॥లు) అందించగల్గితే వ్యక్తి మిగిలిన 60 సం॥లు సుఖ శాంతులతో తాను జీవించడమే కాదు, తన చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా అలా ఉంచగలరు. ఇంతకూ ఈ హృదయవిద్య, భారతదేశం యొక్క మూలాలను విహంగవీక్షణం చేద్దాం. భారత్ (భారతదేశం) - భా=ప్రకాశం, ఏమిటా ప్రకాశం - జ్ఞానమనే ప్రకాశం. రతి=అనుభవించు (తాను అనుభవించి, తన తోటివారికి అనుభవింప చేయు, అనగా భారతదేశం = జ్ఞానాన్ని అనుభవిస్తూ ప్రపంచాన్ని అనుభవింప చేయు దేశం. భారత్ అని మన ఋషులు పిలిచారు. ఈ భారత్‌కు ఇంకా ముద్దుపేర్లు ఉన్నాయి. పుణ్యభూమి, వేదభూమి, దేవభూమి, యజ్ఞభూమి, యోగ భూమి, "తపోభూమి", చివరిగా "జ్ఞానభూమి"గా విలసిల్లింది. అందుకు నిదర్శనమే 3000 సం॥ల క్రితమే ప్రపంచం నలుమూలల నుండి విద్యార్థులు భారతదేశంలోని విశ్వవిద్యాలయం "నలంద, తక్షశిల"కు వచ్చి, విశిష్ట విద్యలు అభ్యసించారు. అందులో ఒక విద్యార్థి చాణుక్యుడు.

ఈ నాటికీ 21వ శతాబ్ధంలో కూడా ఈ ప్రపంచంలో అగ్రరాజ్యంగా చెప్పకుంటున్న అమెరికా దేశం, పెట్రోల్ ఉత్పత్తులు అరబ్ దేశాల నుండి రసాయినాలు రష్యా, ఎలక్ట్రికల్ - చైనా, ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్-జపాన్, బ్రిటన్ దేశాలు, ఇలా చాలా దేశాలపై ఆధారపడి దిగుమతి చేసుకుంటుంది. కాని అమెరికా భారత్ నుండి ఏమిటి దిగుమతి చేసుకుంటుంది? "మేధాసంపత్తిని". అత్యంత మేధావులుగా భారత్‌లో విద్యనభ్యసించిన వారిని అమెరికా ఉద్యోగాల రూపంలో మేధాసంపత్తిని దిగుమతి చేసుకుంటుంది.

ఇంతకూ ఈ మేధాసంపత్తి భారతీయ విద్య ద్వారా ఎలా సాధ్యం? ముందుగా ఈ భారతీయ విద్య ద్వారా ప్రభావితులైన విదేశీయుల వ్యాఖ్యానాలు పరిశీలిద్దాం. (ఉదా॥పైన వివరించిన అరిస్టాటిల్, ఐనస్టీన్) అర్ధరాత్రి వరకు పార్టీలు చేసుకొని, ఉదయం పొద్దెక్కిన తరువాత లేచే బ్రిటీష్ వారు భారత్‌లో నేర్చుకున్న అద్భుత సత్యాలు రెండూ మన ఎల్‌కెజి పిల్లల నోటిలో ఇప్పటికీ నానుతున్నాయి. **Early to Bed, Early to Rise, Makes the man, HEALTHY WEALTHY & WISE.**

మనం ఆంగ్లంలో **By Heart** అని ఎందుకు అంటాము? ఒక విషయం. సబ్జెక్టును చదివి అర్థం చేసుకొని, దానిని మైండ్‌లో నిక్షిప్తం చేసుకుంటాం. ఇది ఎలా సాధ్యం?

*(Contd. next page)*



# Student, Youth & Parent Programme

**(A) 1.** కాని, Western Education Systemలో By Heart చేయడం అనే పదం ఎందుకు వచ్చింది. ఇది భారతదేశపు విద్యా



సాంస్కృతి నుండి పొందినది. మన చదువులదేవత అయిన "సరస్వతి తల్లి"ని

శ్లో॥ "తల్లీ! నిన్ను దలంచి పుస్తకము చేతం బూనితిన్ నీవు నా యుల్లంబందున నిల్చి జృంభణముగా నుక్తుల్ సుశబ్ధంబు శోభిల్లన్ పల్కుము నాదు వాక్కునన్ సంప్రీతిన్ జగన్మోహిని! ఫుల్లబ్జాక్షీ! సరస్వతీ! భగవతీ! పూర్ణేందు బింబాననా!"

తల్లీ! నిన్ను స్మరించి, పుస్తకమున్ చేతన్ బూనితిన్, నీవు నా ఉల్లంబంధున నుండి.... నా ఉల్లంబంధున నుండి= హృదయములో నుండి అని అర్ధం. అనగా విద్యలకు మూలస్థానం హృదయమే కదా!



**2.** చదివి చదివి చదివి చావంగనేలను – చావులేని చదువు చదువవలయు
చదువు మర్మమెరిగి చదివిన చదువురా – విశ్వదాభిరామ వినురవేమ! (వేమన)
చదివి చదివి చదివి చావడమెందుకు, చావులేని చదువు చదవండి. చదువులోని మర్మం అంటే, మరణాన్ని అధిగమించడానికి చదివే చదువు – మనిషి చనిపోయినా అతడు మనుషుల హృదయాలలో జీవించి ఉంటారు.

**3.** విద్య అనేది మనిషిలో విచక్షణా జ్ఞానం కలిగించాలి. లేకపోతే మనిషి మృగంలా మారిపోయే అవకాశం ఉంది. ఈనాటి వైట్ కాలర్ నేరాలు, బ్యాంక్‌లో లక్షల, వేల కోట్లు, మోసాలు, రియల్ ఎస్టేట్ మోసాలు, లంచాలు, ఆఖరికి ఉచితంగా అందించవలసిన వైద్యం, నీరు, న్యాయం, విద్యను కూడా వ్యాపారంగా మార్చివేసారు కదా. పై నాలుగు కూడా ధనవంతులకే పరిమితం అయిపోయాయి.



**4.** మనసులో ఒక విద్య ఉంటుంది. హృదయంలో కూడా విద్య కలిగి ఉంటుంది. హృదయ విద్య మాత్రమే మనోవిద్యను వక్రమార్గంలోనికి మారకుండా ఆపగలదు. **(చార్లెస్ డికెన్సు)**

* The Principal cause of this threat to civilization is the neglect of Spiritual Ideals and the acceptance of materialistic ideology.

* "The education we get can in **NO WAY PRODUCE MEN OF CHARACTER AND INTEGRITY**" - ***Swamy Vivekananda***

* భారతీయ విద్య యొక్క నిజస్వరూపం మారడానికి కారణం... పాశ్చాత్యుల వస్తు విషయ ప్రాధాన్యత కలిగి ఉండటం వలన – ఆధ్యాత్మిక, నైతిక ఆదర్శమైన భారతీయ విద్యావిధానం మరుగున పడిపోయింది. **– స్వామి వివేకానంద**

**పరావిద్య :** ఆధ్యాత్మిక విద్య మన భారతీయ విద్యా విధానానికి పునాది. దీనితోపాటు

**అపరావిద్య :** సెక్యులర్ విద్య సామాజిక అవసరాల కొరకై (కూటికోసం నేర్చుకునే కోటి విద్య) కూడా నేర్వాలి. ఈ రెండింటిని మేళవించిన విద్యను (మానవ వికాసం, ప్రకృతి పరిరక్షణ) నేటి మానవ సమాజానికి నిజమైన విద్య.

ఈ క్రింది 4 విషయాలు ఒకేసారి బాల్యం నుండి పెంపొందించుకోవడమే అసలైన విద్యావంతుడు కాగల లక్షణాలు.

**(1) ఆరోగ్యం (2) ధృఢమైన మనస్సు (3) బుద్ధి వికాసం (4) ఆధ్యాత్మికత**

**ఇనుపముక్క – అయస్కాంతపు ముక్క**



Iron





Magnet

ఇనుపముక్కకు విలువ తక్కువ. వేగంగా తుప్పు పడుతుంది, నశించిపోతుంది. కాని ఆ ఇనుపముక్క అయస్కాంతపు ముక్కతో పదే పదే రుద్దినపుడు ఆ ఇనుపముక్క అయస్కాంతంగా మారిపోతుంది. (అయస్కాంతముగా పిలువబడేది కూడా ఇనుమే.) మారిన ఆ అయస్కాంతం విలువ ఎక్కువ, అవసరాలూ ఎక్కువే. తుప్పు పట్టదు. నడి సముద్రంలో దారి చూపించే కంపాస్ (దిక్సూచి) లో ముఖ్య పాత్ర వహిస్తుంది. కారణం ఇనుములో అణువు, అస్తవ్యస్తంగా ఉంటాయి. అదే అయస్కాంత శక్తి పొందిన ఇనుపముక్క (ఇప్పుడది అయస్కాంతమే కదా!)లోని అణువులు సుశిక్షితులైన సైనికులు మార్చ్‌ఫాస్ట్ చేస్తున్నపుడు **ఎలా క్రమశిక్షణ, సక్రమంగా ఉంటారో అలా అయస్కాంత అణువులు ఉంటాయి.**

విద్యార్థి కూడా తొలి దశలోనే (తుప్పుపట్టకుండా=వక్రమార్గంలో స్థిరపడకముందే) సత్ మార్గము, సన్మార్గంలో ఉన్న తల్లి దండ్రులు, గురువులు, తన తోటి విద్యాబుద్ధులు గల వారి సాంగత్యం, సాహచర్యం, సంపర్కంలో వీరు కూడా అంతటి **గుణ, గణ శక్తి పొంది, ఆకర్షణ గల (అయస్కాంతం వలే) వ్యక్తిత్వం వికాసం పొందగలరు.**

కర్బనము



బొగ్గు



వజ్రము

**బొగ్గు, వజ్రమూ శాస్త్రీయపరంగా రెండూ కర్బనములే.** బొగ్గు విలువ చాలా అల్పము కానీ, వజ్రం విలువ అపారం. మరి అదే బొగ్గు (కర్బన్) అంత విలువైన వజ్రంగా (కర్బన్) ఎలా మారింది, అందుకు 2800 సెంటీగ్రేడ్ వేడి, అత్యధికమై ఒత్తిడి దగ్గర "వజ్రం"గా రూపుదిద్దుకుంటోంది. **విద్యార్థి దశలో ఉన్నత శిఖరాలకు చేరాలనే జ్వాల / తపన అధికంగా ఉండాలి. రకరకాల ఒత్తిడులను అధిగమించి, యువత అసమాన్యమైన వ్యక్తిత్వ, జ్ఞాన ప్రకాశంతో విలువైన వజ్రంలా మారగలదు.**

**(B) 1.** ఈనాటి "సామాన్య కుటుంబ విద్యార్థులకు" అందించే విద్యావిధానంతో లక్షల్లో, కోట్లలో ఎక్కడో ఒక అబ్దుల్ కలామ్, ఒక లాల్ బహదూర్ శాస్త్రి, ఒక ధీరూభాయ్ అంబానీ, ఒక ఎడిసన్, ఒక అబ్రహమ్ లింకన్, ఒక రామానుజం, ఒక సత్యానాదెళ్ళ, ఒక సుందర్ పిచాయ్, ఒక కిరణ్ మజుందార్ కనిపిస్తారు. కానీ ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో, ఒక యువకుడు విద్యతోపాటు, నైతిక విలువలు, ధార్మిక, సామాజిక విలువలతో కూడిన "వ్యక్తిత్వ వికాసంతో" ప్రకాశించే ఒక వివేకానందుని, ఒక మోహన్‌దాస్ కరంచంద్ గాంధీలాంటి వారిని తయారు చేయవచ్చు. అందుకు మన వంతు ప్రయత్నం చేయాలి.

2. పర్సనాలిటీ (వ్యక్తి గుణం) రాశిపోసిన సుగుణాలు గల వ్యక్తి అంటే

**– విలువైన వస్తువులు కలిగిన వ్యక్తి కాదు, విలువలు గల వ్యక్తిగా ఉండాలి.**

– ఏదో పొందాలనే ఆశ, ఉన్నదానిని తానే అనుభవించాలనే ఆకలి ఉండటమే ఈనాటి సమాజం పాటిస్తున్న సూత్రమా? **ఆశయం కలిగి ఉండటమే వ్యక్తి జీవితంలో నిజమైన విజయం. తపనతో దానిని సాకారం చేసుకోవడమే నిజమైన వ్యక్తిత్వం.**

3. ఎంత విద్యావంతులైనా ఎంత ధనం సంపాదిస్తున్నా నేటి సమాజంలో విద్యావంతులే ఎక్కువగా నేరప్రవృత్తి కలిగిఉన్నారు. ఉదా : ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, వివాహ బంధాలు తెగిపోతున్నాయి, మాదకద్రవ్యాలు వాడకం, వృద్ధాశ్రమాలు మొ॥నవి పెరిగిపోతున్నాయి. **నేటి విద్య మనిషిలా బ్రతకడం ఎలాగో నేర్పించలేకపోయింది. మరి మనిషి మనిషిగా జీవించడం ఎలా అనేది చాలా పెద్ద మాట.**

(C) 1. మరి ఇంత విద్య ఐఐఎమ్, హార్వర్డ్ రిటర్న్స్, ఆక్స్‌ఫర్డ్ చదువులు, అమెరికాలో నివాసం.. ఏమైపోతున్నాయి మానవతా విలువలు? తన జీవితంలో ఆనందం లేదు, ఇతరుల ఆనందాన్ని పట్టించుకోనివారు, కన్నవారు, ఉన్న ఊరు, పుట్టినగడ్డ, మాతృదేశం ఇవన్నీ మాటల్లోని గొప్పతనమేనా? చేతల్లో కనిపించవా? **కారణం చిన్నప్పటి నుండి ధన సంపాదనే నేర్పిస్తున్నాము కాని, మానవతా విలువలు గురించి నేర్పించలేకపోతున్నాము.**

2. విద్య అంటే విద్యాలయంలోనో, పుస్తకాలలోనో, కంప్యూటర్ డౌన్‌లోడ్‌లోనో, విదేశాలలోనో దూరంగానో దొరికేది కాదు., ఖరీదైనది కాదు. **ఇది మనలోనే దాగి ఉన్న అద్భుతశక్తి.**

3. మేధస్సు... మైండ్ రిలేటెడ్ (i) Receive (ii) Retain (iii) Contemplate (iv) Re-produce అంటే మంచిని పంపితే మంచి, చెడును పంపితే చెడును ప్రసరింపచేయునది. మన మైండ్ రెండు రకాలు – అంటే పాజిటివ్, నెగెటివ్ శక్తుల ప్రసార కేంద్రం.

4. **ఈ మైండ్ ఆధారంగానే నేటి విద్యావిధానం నడుపబడుతుంది**, నేర్పబడుతుంది. గ్రహింపబడుతుంది, ఆదరింపబడుతుంది, అనుభవింపబడుతుంది. పై వాటి ప్రభావంతో మన సమాజం, విలువలు, మనం నివసించే భూమి Blue Planet పై పడుతుంది.

5. As per Science గత 100 సం॥లలో ఈ భూగోళంకు జరిగిన దుష్పరిణామాలు భూమి జన్మించిన ఈ కోటానుకోట్ల సంవత్సరాలలో జరగలేదు. **భూమి మీదనే కాదు, ఆకాశంలోనూ, అంతరిక్షంలోనూ, సముద్రజలాలపై కూడా మానవుడు శాస్త్రీయత అనే పేరుతో ముందు తరాలవారు భూమిపై బ్రతకడమే ప్రమాదకరంగా, విషపూరితంగా మార్చేసాడు.**

6. కారణం మానవుడు **శక్తితోనే బ్రతికెయ్యగలమనే –** ఆదిమానవుడు (రాతియుగపు మానవుడు లోహయుగపు మానవుడుగా మొ॥) తలంచిన స్థితికి చేరుకున్నామా? Might is Right అనేది ఆది మానవుల సంస్కారం.

7. **శక్తిని మలచి, సామర్థ్యంగా, సామర్థ్యాన్ని ప్రతిభగా, ప్రతిభని ప్రజ్ఞగా మార్చి మానవాళికి జ్ఞాన ప్రజ్ఞలు అందించిన ఆనాటి జ్ఞాన పురుషుల** నుండి మన ఋషులు–వ్యాసుడు, పతంజలి, ఆర్యభట్ట, చాణుక్యుడు, అరిస్టాటిల్, సోక్రటీస్, ఫైథాగరస్, మహావీర్‌జైన్, బుద్ధ, శంకరాచార్య, కబీర్‌దాస్, వివేకానంద, గాంధీ... **వీరందరూ విజయవంతంగా మానవుని మేధస్సుని వృద్ధిగావించి దాని మూలమైన బుద్ధిని, ప్రజ్ఞతో అనుసంధించి, పశుతత్వంతో ఉన్నస్థితి నుండి మానవత్వంలోనికి చేర్చగలిగారు.**

8. మనస్సు నుండి ప్రకటితమైన వివిధ తరంగాలు మనిషిని కొంత మేధావిగా, కొంత మృగంగా మార్చివేస్తున్నాయి. ఆ తరంగాలనే రాగము, ద్వేషము, లోభము, దర్పం, మదం, మాత్సర్యం మొ॥నవి. **అన్నియూ ఒక విధంగా నెగెటివ్‌లీ చార్జ్‌డ్ తరంగాలు.**

9. **కాని హృదయవిద్యను దీనిని జ్ఞానం, ప్రజ్ఞ అని అంటారు.** ఇది మనోబుద్ధి, చిత్త, అహంకారాలను అదుపు చేస్తుంది. ప్రేమ, క్షమ, దయ, కరుణ మొ॥నవి మనిషిని మహనీయునిగా చేయగలదు. ఈరోజు మీకు దీనిని అందించే ప్రయత్నమే ఈ సదస్సు.

ఈ హృదయవిద్యను, మనో విద్యతో మేళవించిన విషయం స్పష్టంగా మానవాళికి 2500 సం॥ క్రితమే మనకు బుద్ధుడు తెలియపరిచాడు. ఈనాటికే మేధావివర్గం / మానసిక శాస్త్రవేత్తలు, మేనేజ్‌మెంట్ ట్రైనింగ్స్‌లో దీనిని విస్తారంగా వాడుతున్నారు "మానవ ఆలోచనా సరళి".

**రెండు విషయాలపై ఆధారపడి ఉంటుంది.**

మనో పరిస్థితి | **5 TYPES OF THOUGHTS** | హృదయ స్థితి

ఇందులో మొదటి '4' ఆలోచనా విధానాలు (మైండ్‌పై) మనో ఆధారమైనవి. ఆఖరిదైన '5'వది సృజనాత్మక ఆలోచన. ఒక్కటే హృదయ ఆధారమైనది.

**1. Positive thoughts** – సకారాత్మక **2. Negative thoughts** – నకారాత్మక **3. Useless thoughts** – వ్యర్థం
**4. Toxin thoughts** – విషపు **5. Creative thoughts** – సృజనాత్మక

ఆనాటి భారతీయ విద్యావిధానం నుండి 2500 సం॥ క్రితం అరిస్టాటిల్... నేటి అబ్దుల్ కలాం వరకు ఈ సృజనాత్మక ఆలోచన ఒక్కటే నిజమైన "వ్యక్తిత్వ వికాసానికి, ఏకాగ్రతకు, నైతిక, ధార్మిక ... అనగా విలువల ఆధారిత వ్యక్తిగా ఈ లోకంలో ప్రకాశించగలదని... చెప్పడమే కాదు, ఆచరించి ప్రపంచానికి ఋజువు చేసారు కదా!

**మనసు + పెట్టడం (మనసు పెట్టడం) అనేది ఏమిటి? = మనసును ఎక్కడైనా స్థిరంగా పెట్టగలిగేది హృదయం.**

మైండ్‌కు ఒక పరిధి ఉన్నది. హృదయానికి పరిధులు, అవధులు లేవు. ఈ ప్రపంచంలో వనరుల పరిమితం (limited) కాని, Mind Oriented Person కోరికలు unlimited అదే హృదయాన్ని ఆధారంగా గలవారికి అవధులు లేని జ్ఞానం unlimited. ఆశయాలుunlimited, జీవితాశయాన్ని సాధించాలనే ఆవేదన unlimited, అవసరాలు limited, కోరికలు NIL.



1. దేనినైనా కొత్తవి కనిపెట్టడం
2. కనిపెట్టిన దానిని సాకారంగా, ఆకారంగా, యాక్టివిటీగా
3. ఆ సాకార రూపానికి మెరుగులు దిద్దడం, సామర్ధ్యాన్ని పెంచడం.

**మానవుడు చేయవలసినది ఇది ఒకటి. :-**

జంతువు – దేవతలకూ సృష్టిని మార్చడం చేతకాదు. మనిషి (విశ్వామిత్రుడు) ప్రతిసృష్టి చేయగలిగాడు.

**దీని మంత్రం - సూత్రం : శ్రవణం + మననం + నిధి ధ్యాస గురించి** మనకు ఏది శ్రవణం, ఏది మననం, ఏది ధ్యానం. తదుపరి సమాచారం అవగాహన సదస్సు వ్యాసములలో పొందగలరు.

**సృజనాత్మకత హృదయవిద్య ద్వారా మనిషిని మహానుభావునిగా చేయగలిగేది (మన సహజత్వం)**

**CREATIVE THINKING**

| **Discover** (పరిశోధించు) | **Invent** (కనిపెట్టు / సృష్టించు) | **Innovate** (మెరుగుపరుచు) |
|---|---|---|
| తరంగాల సహాయంతో దూరంగా ఉన్న వ్యక్తులతో మాట్లాడవచ్చు | టెలిఫోన్ కనిపెట్టారు | స్మార్ట్ సెల్‌ఫోన్‌గా మెరుగులు దిద్దుకుంది. |

✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧

## విద్యార్థులు - యువతకు
# వ్యక్తిత్వ వికాసం





**మానవజీవితం అతి ఉత్తమమైనది. దానిని ఆరోగ్యం, ఏకాగ్రత, వ్యక్తిత్వ వికాసం** పెంపొందించుకోవడం ద్వారానే విజయపథంలో పయనించి ఉన్నత శిఖరాలకు చేరగలరు.

"శ్రవణం, మననం, నితిధ్యాస" - ఇవే చదువుకునేవారికి మన ఋషులు వేదాధ్యయన కాలం నుండి ఇచ్చిన సులభమైన **మంత్రం.**

1. మీరు నిజంగానే విద్యార్థులు అయితే విద్య నేర్చుకోవడం మీద అమితమైన ఆసక్తి. మీ జీవితాన్ని సుసంపన్నం చేసే జ్ఞానం సంపాదించుకోవాలనే కోరిక మీలో ఉండాలి.
2. గుర్రాన్ని చెరువు దగ్గరకు తీసుకు వెళ్ళగలమే కాని, బలవంతాన దానిచేత నీళ్ళు తాగించలేము అని మీకు తెలుసుకదా!
3. మీరు మీ మనస్సును, హృదయాన్ని తెరవకపోతే ఎవరూ మీకు సహాయం చేయలేరు. చివరకు భగవంతుడు కూడా.
4. ముందుగా అన్నింటికన్నా ముఖ్యంగా ఉదయం నిద్ర లేవగానే ముఖం కడుక్కుని దేవుడికి నీ తల్లిదండ్రులకు నమస్కారం చేయాలి.
5. నియమబద్ధమైన ప్రణాళికతో కూడిన నీ టైమ్‌టేబుల్ ఉండటం ఎంతో ముఖ్యం.
6. రెండు పూటలా స్నానం చేయడం అలవాటు చేసుకోవాలి.
7. ఇంట్లో ఉన్న ఇతరులకు కూడా నీ టైమ్‌టేబుల్ గురించి చెప్పి పెట్టడం మంచిది.
8. ముందుగా పదాలను బాగా అర్థం చేసుకోవాలి. అటుపై వాటిని పదే పదే చదవాలి. తిరిగి వ్రాయడం ద్వారా సాధన చేయాలి.
9. ప్రార్థన కేవలం పెదవుల మీద నుంచి కాక, హృదయం లోతుల్లో నుంచి రావాలి.
10. **నిజమైన విద్య :** మనం నేర్చుకునే విద్య మన సౌశీల్యాన్ని పెంపొందించాలి. మనోశక్తి పెరిగితేనే మనలో విజ్ఞానం పెరుగుతుంది. అప్పుడే మనం మన కాళ్ళపై నిలబడగలం – **స్వామి వివేకానంద**

## ఏకాగ్రత



1. ఏకాగ్రత విజయ రహస్యం. ఆ సంగతి తెలుసుకున్న వాళ్ళు వివేకవంతులు.
2. నిరంతర ప్రయత్నం ద్వారా ఏకాగ్రత సాధించవచ్చు.
3. నిరంతర సాధన వలన నైపుణ్యం సిద్ధిస్తుంది.
4. **నిరంతర సాధన అంటీముట్టని ధోరణి ద్వారా మనస్సును నియంత్రించవచ్చు.**
5. అనైతిక, క్రమశిక్షణ రహిత జీవిత విధానం వలన మనస్సు నియంత్రణ మరింత కఠినమైనది.
6. మనస్సును నియంత్రించుకోదలచినవారు మనస్సును ప్రక్కదోవ పట్టించే వాతావరణానికి దూరంగా ఉండాలి.
7. ఏదైనా విద్యనభ్యసించుకునేటపుడు సాధకులు కదలకుండా హుందాతో కూడిన భంగిమలో కూర్చోవడం ముఖ్యం.
8. **ఏకాగ్రతను పెంపొందించుకోవాలనే కోరిక ఉన్నవారు పిచ్చాపాటి కబుర్లు ఆడకుండా దూరంగా ఉండాలి.** పిచ్చాపాటి కబుర్లు మాట్లాడుకోవడం అనేది విషమంత ప్రమాదకరము.
9. మన మనస్సులు పెద్ద జలపాతాలవంటివి, ఎత్తైన కొండలమీద నుండి పెద్ద పరిమాణంలో నీళ్ళు క్రిందకు ఉరుకుతూ వచ్చి వ్యర్థంగా సముద్రంలో కలుస్తుంటాయి. అదే ఒక ఆనకట్ట కట్టడం వల్ల ఆ నీరు త్రాగునీరు, సాగునీరు, విద్యుత్‌కి ఉపయోగపడతాయి. **ఇదే ధ్యానరహస్యం, ఈ ఆనకట్టే ధ్యానం.**

## నిజమైన వ్యక్తిత్వం



1. **జీవితంలో విజయాన్ని ఆనందాన్ని సాధించడానికి మంచి ఆరోగ్యమే మూలం.**
2. అనారోగ్యం ఒక వ్యక్తికి మానసిక ఒత్తిడిని కలిగించడమే కాక, అతని కుటుంబం మొత్తాన్ని కలత పరుస్తుంది.
3. ఆరోగ్యవంతుడైన వ్యక్తి అన్ని పరిస్థితులలోను తన మనస్సును ప్రశాంతంగా ఉంచుకుంటాడు.
4. చెడు అలవాట్లు శరీరాన్ని బలహీనం చేసి దీర్ఘవ్యాధులకు గురయ్యేట్లు చేసి, శారీరక ఆరోగ్యానికెంతో హాని చేస్తాయి.
5. ముఖ్యంగా చెడు స్నేహితులతో స్నేహం చేస్తే చెడు అలవాట్లు ప్రభావానికి లొంగిపోతారు.
6. ఈనాటి జీవన విధానంలో వ్యక్తులు, విద్యార్థులు, యువత అతి అలసత్వం (నీరసపడిపోవుట) లేక డీలాతనం, అతి తొందరపాటుతనం వలన సాధించవలసిన కార్యాలలో విజయం చేజారిపోతుంది.
7. పుష్టికరమైన బలవర్ధకమైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, మంచి అలవాట్లు ఏర్పరచుకోవడం, ఆరోగ్యానికి మంచిది.
8. మన అపజయాలను తరచు తలుస్తూ ఉండడం వలన వ్యతిరేక భావాలకి దారితీస్తుంది.
9. **"సామర్థ్యం" లేకపోవడాన్ని సహించవచ్చు గానీ, నిర్లక్ష్యవైఖరి ఉండరాదు.**
10. దృఢమైన, క్రమశిక్షణ గల మనస్సు స్నేహితునిగా సహాయం చేస్తుంది.
11. మనస్సు ఎల్లప్పుడూ మనల్ని మోసం చేయడానికే ప్రయత్నిస్తుంది.
12. స్వామి వివేకానంద ఈ విధంగా అన్నారు. నీ నిజతత్త్వాన్ని మీకు మీరే బోధించుకోండి. ఇతరులకు కూడా దానిని బోధించండి.
13. సామాజిక వ్యవస్థ (వ్యక్తుల సమూహమే సమాజం)కు మూలస్థంభాలు నైతిక విలువలు, ధార్మిక విలువలు, ఆధ్యాత్మిక సాధన.

## మన జీవితం మనమే మలచుకోవాలి

(ఆరోగ్యం – ఏకాగ్రత – వ్యక్తిత్వ వికాసం – విజయపథానికి ఉపకరణాలు)

"ధ్యానం" మన వేదకాలం నాటి "భారతీయ ఋషులు" ప్రతిపాదించినదే కావచ్చును. కానీ ఈనాటి వైజ్ఞానికశాస్త్రం, WHO (ప్రపంచ ఆరోగ్య సంస్థ) కూడా మానవుడిని శారీరకంగా, మానసికంగా, చైతన్యవంతంగా జీవింపచేసేది, ఉన్నత ఆలోచనా విధానాలకు, సృజనాత్మకమైన ఆలోచనకు "రాజయోగధ్యానం" ఉత్తమోత్తమమైనదని ఒప్పుకున్నారు.


ఈనాటి యువతకే కాదు... 100 సం॥ పూర్వం స్వామి వివేకానందులవారు "భారతయువతా! మేల్కొండి" అని పిలుపునిచ్చారు. దివ్యగురుదేవులైన "బాబూజీ" ఈనాటి యువత నైతిక, ధార్మిక, సామాజిక విలువలు పెంపొందించుకోవడానికి ముందుగా వారి తల్లిదండ్రులు ధ్యానం (యమ, నియమాలు మొ॥నవి) అష్టాంగయోగం ద్వారా పెంపొందించుకొని, తన పిల్లల భవితవ్యానికి బంగారుబాటవేయాలని సూచించారు. మన ఋషులు, ఆధ్యాత్మిక గురువులు ఉదా:- స్వామి వివేకానంద లాంటి వారు పై విషయాన్ని నొక్కివక్కాణించారు.

ఈనాటి సమాజంలో 70%మంది ఒత్తిడి, ఆందోళన, నిరాశ, నిస్పృహ, నిద్రలేమి, బిపి, షుగర్, ఎసిడిటీ మొ॥ సైకో సుమోటిక్ డిసీజెస్ (మనస్సుని, శరీరాన్ని అవసరానికి మించి అతిగా లేక అపసవ్యంగా వాడటం వలన వచ్చే జబ్బులు)తో బాధపడుతుంటే, కొందరు అతి అలసత్వం (నీరసం / డీలాతనం)తో మరికొందరు అతి తొందరపాటు ప్రవర్తనతో ప్రవర్తిస్తున్నారు. కొద్దిశాతం వారు మానసిక వికృత చేష్టలతోను, మరికొందరు విపరీతమైన నేరప్రవత్తులతో, ఆత్మహత్యా ప్రయత్నాలతోను జీవించడం మనం టి.వి.లలో చూస్తున్నాము. సమాజంలో వింటున్నాము, ఈనాటి విద్య.... ఉద్యోగం కోసమనే (కోటివిద్యలు కూటి కోసమే) అభిప్రాయం మనలో బలంగా నాటుకొని పోయింది.

ఇలాంటి వాతావరణంలో పిల్లలే కాదు, పెద్దలు కూడా అనవసరమైన, ఉద్రేకపూర్వక వీడియోలు, టి.వి. ప్రోగ్రామ్‌లు, వార్తలు, క్రూరత్వము, పశుకామాన్ని ప్రేరేపించే వీడియోలు పదే పదే చూస్తూ కాలక్షేపం చేయడం, రోడ్లమీద టాక్సీ మరియు ఆటో డ్రైవర్ల దగ్గర నుండి ఆఫీసుల్లోను, బస్సులలో, రెస్టారెంట్లలోను, స్టడీ సెంటర్లలోను షేరింగ్ చేసుకోవడం, చూసి ఆనందించడం వలన అవే "ఉద్రేకపూర్వక విషయాలు మనస్సు పొరలలో పదే పదే పట్టు సాధించి, వ్యక్తులను అవే చేసి ఆనందించాలని, కనీసం మరలా మరలా చూసి ఆనందించాలనే మనోస్థితికి దిగజారడం వలన శరీరం, మనస్సు అపమార్గంవైపు పయనించి, విషపు ఆలోచనా సరళితో వ్యక్తి, వ్యవస్థ రెండూ కూడా ప్రమాదకరస్థితిలోనికి చేరుకున్నాయి.

సహజమార్గ రాజయోగ ధ్యాన విద్య... శారీరకంగా, మానసికంగానే కాక, ఆత్మ ప్రకాశంతో జీవించేటట్లు చేస్తుంది. ఎలాగో ఒకలాగా బ్రతికెయ్యడం కాదు... "జీవించడం" అనేది "ధ్యానం" ప్రసాదించే దివ్యవరం. ఇది భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన అద్భుతమైన కొన్నింటిలో (ఆయుర్వేదం, వేదాలు, ఉపనిషత్‌లు, భగవద్గీత, వివాహ వ్యవస్థ మొ॥నవి) సహజమార్గ రాజయోగధ్యానం "ప్రాణాహుతి శక్తి ప్రభావం వలన" దివ్య ప్రాణాహుతి శక్తి సాధకుని హృదయంలోనికి ప్రవహింపనారంభించి అతని మనోవృత్తులను మరియు ఇంద్రియాలను సైతం క్రమబద్ధపరుస్తుంది. ప్రాణాహుతి ద్వారా సాధకునిలో ప్రవేశపెట్టే దైవప్రేరణ, అతని మనస్సును ప్రభావితం చేసి, ఉన్నతస్థితి ద్వారా అంతర్‌ప్రజ్ఞ పొందడానికి దోహదపడుతుంది. క్రమంగా సాధకుని ప్రవృత్తిలో మార్పు అంతః దృష్టి సారించడానికి వీలవుతుంది. అప్పుడు మనస్సు నిశ్చలమైన ప్రశాంతతను అనుభవించడం ప్రారంభిస్తుంది. ఇది సహజమార్గంలో ఎక్కే తొలిమెట్టు.


# సాక్షాత్కార మార్గాన్ని చేరుకోవడానికి బాబూజీ ఇచ్చిన ఆఖరి సందేశం



ఆ పరిధిని ఎప్పుడు అలా చేసుకొనడం జరుగుతుంది?
నీ చలనాన్ని నీవు రుజు మార్గంలో ఉంచినప్పుడు.
ఆ చలనము రుజు మార్గంలో ఎప్పుడు ఉంచగలవు?
నీ గమ్యము నీ దృష్టిలో ఎల్లవేళలా బాగా ఉన్నపుడు.
గమ్యము ఎల్లప్పుడునూ నీ దృష్టిలో ఎప్పుడు ఉంటుంది?
నీవు పూర్తిగా ఆయన వాడవైనప్పుడు.
నీవు ఆయన వాడవు ఎప్పుడు అవుతావు?
ఆత్మభావం పూర్తిగా పోగొట్టుకున్నప్పుడు.
నీ ఆత్మభావం ఎప్పుడు పూర్తిగా పోగొట్టు కొనడం జరుగుతుంది?
ఆయన తలంపు తప్ప మరి ఏ ఇతరమైన తలంపు నీ హృదయంలో లేనప్పుడు.
నీ ఆత్మభావం ఎప్పుడు పూర్తిగా పోగొట్టుకొనడం జరుగుతుంది?
ఆయన తలంపు తప్ప మరి ఏ ఇతరమైన తలంపు నీ హృదయంలో లేనప్పుడు.
ఇక అది ఎప్పుడు సాధ్యము?
సాధన ద్వారా సాధ్యము.
సాధన ఎట్లా అలవడుతుంది?
ప్రేమ, ఆసక్తుల ద్వారా.
ప్రేమ, ఆసక్తులు ఎట్లు కలుగుతాయి?
నిరంతర స్మరణ ద్వారా.
ప్రేమ, ఆసక్తులు ఎట్లుకలుగుతాయి?
నిరంతర స్మరణ ద్వారా.
నిరంతర స్మరణ ఎట్లుసాధ్యము?
దృఢనిశ్చయం ద్వారా.
దృఢనిశ్చయం ఎప్పుడు సాధ్యమవుతుంది?
నీవు విశ్రాంతి, సుఖమును త్యజించి, నీ సోమరితనానికి స్వస్తి
చెప్పడానికి నడుం బిగించినపుడు అది సాధ్యము.

మీరందరును ఆధ్యాత్మిక రంగంలో సూర్యులవలే వెలుగొందవలెనని నా ఆకాంక్ష.
భూమి యొక్కప్రతిబింబము (ఛాయ) దాని మీద పడకుండా ఉన్నప్పుడే అది సాధ్యము.
మీ పరిధిలో మీరు జాగ్రత్తగా కృషి చేసినప్పుడే అది కలుగ వీలు అవుతుంది.

**బాబూజీ**
**మే, 1982**



# ఆధ్యాత్మిక దివ్య సందేశము

## ఆధ్యాత్మిక భాండారా - బాబూజీ

"భాండారా" లేక "ఖని" (గని) అనగా ఒక విశాలమైన విస్తారమైన దానిని తెలుపుతుంది. అనగా ఈ ఆధ్యాత్మిక భాండారా అనేది మొత్తం భగవత్ తత్త్వాన్ని (దివ్యశక్తి, కృప, మొ॥నవి) అనగా విశ్వం, దాని కేంద్రాన్ని కనిపించే, కనిపించని (visible & invisible motion) చలన శక్తిని తనలో కలిగి ఉంటుంది. ఇందులో ప్రతి అణువు, పరమాణువు, ఈ భాండారాలోని అంతఃశక్తిని తనలో పరిపూర్ణంగా నిబిడీకృతం చేసుకొని ఉంటుంది. కాబట్టి ఈ భాండారాలో ప్రవహించే ప్రతి అణువు మనలోనికి ప్రవహింపచేసుకోగలిగితే ఈ ఆధ్యాత్మిక భాండారా ఈయగల "ప్రేరణను" ఆ ఒక్క పరమాణువు కూడా ఈయగలదు" అని బాబూజీ తెలిపారు. దేవవాణి (బాబూజీ స్వీయచరిత్ర ఫస్ట్ ఎడిషన్, 212 పేజీలో ఉంది). సంపూర్ణ రచనలపై వెలువడిన ఎన్‌సైక్లోపీడియాను తయారుచేసిన డా॥ వి.రామచంద్రమూర్తి డైరెక్టర్ సహజమార్గ ఇన్‌స్టిట్యూట్ - శ్రీ వేంకటేశ్వరా యూనివర్శిటీ, తిరుపతి) లో 36వ పేజీ.

### మరి సత్సంగములనగానేమి? - బాబూజీ


ప్రాపంచిక (లౌకిక) వస్తు విషయాలపై పట్టు సాధించాలంటే ముందుగా నీకు ఆధ్యాత్మికతపై (పారలౌకికతపై) నీకు గట్టి పట్టు ఉండాలి. ఇక్కడ పట్టు అనగా చైతన్యం (ఎఱుక). ఋషులందరూ ఇదే పద్ధతిని అనుసరించారు. మీరు కూడా సత్సంగాలు, సాధనా విధానం, ఆధ్యాత్మికతపై మీలో చైతన్యాన్ని పెంపొందించుకోవాలి. ఇందుకు "సత్సంగాత్యము" మరియు "సత్సంగము" అత్యావశ్యకము. నాకు తెలిసినంతవరకు ప్రశ్నలు, జవాబులతో మానవుని అంతరంగంలోగల అంతుబట్టని అద్భుతాలు వెలికిరావు. ఈ అద్భుతాలు మీ నిరంతర సాధన ద్వారా తదనంతర క్రమబద్ధమైన సత్సంగములో పాలుపంచుకోవడం ద్వారానే సాధ్యము. సత్సంగములకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. అయినా ఒక్కోసారి "దివ్యసేవలో" మునిగిపోవడం వల్ల సాధ్యపడకపోవచ్చు. "సత్సంగ్" కన్నా ఆ దివ్యత్వానికి చేయు సేవ మిన్న. నేను కొంతమంది అభ్యాసీలలో ఆధ్యాత్మిక దివ్య తరంగాలు గుర్తించాను. కాని వారు నిర్దేశించిన సత్సంగాల్లో పాల్గొని ఉంటే వారికి ఆ అనుభూతిని పొందే వారు కదా!

దీనికి కారణం ఈ ప్రత్యక్ష అనుభూతి సాధనంతరమున కలుగుతుంది. సత్సంగ్‌లోనే గురువుపై గల విశ్వాసం... గురుకృపను నీకు అందచేయు ప్రదేశం ఇది చాలా సూక్ష్మమైనది, చాలా సున్నితమైనది. అనుభవించాలేగాని, మాటలతో తెలుప వీలురాదు. కాని విచారించవలసిన విషయమేమిటంటే నా యొక్క తోటివారు ఏమనుకుంటారో అని సత్సంగ్‌లో పాల్గొనేవారు అలవాటుకొద్దీ యాంత్రికంగా సత్సంగ్‌కు వస్తారు. తోటివారితో ప్రాపంచిక విషయాలు చర్చిస్తారు, ఈ విషయమే నన్ను బాధిస్తుంది. ఇలాంటివారు పొందాల్సిన "దివ్యత్వాన్ని" అంతరంగంలో పొందలేకపోవడమే కాదు, తమతోటి వారికి ప్రతిబంధకంగా నిలుస్తున్నారు. వీరు భగవంతుని పట్ల అపచారం చేస్తున్నారు. ఇలాంటి వారే ఎక్కువగా సత్సంగాలలో నిండియున్నారు. నిజమైన అభ్యాసీలు చేతివేళ్ళపై లెక్కపెట్టవచ్చు. అందుకే నా గురుదేవులైన లాలాజీ మహరాజ్ "నేను నా సత్సంగ్‌లోనికి సింహాలకే చోటిచ్చాను. ఆధ్యాత్మిక రంగంలో సింహాలే కావాలి, గొర్రెలు కాదు. ఇవి బాబూజీగారి మాటలు.

# 51[st] వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు
# Founders Day Celebrations

at Police Barracks Kalyana Mandapam, Visakhapatnam. A.P.

On 24th, 25th & 26th December, 2021



## భాండారా సందేశము

### మానవ జీవితాన్ని ప్రభావితం చేయు **"5 మహా సత్యాలు"**

ఐదు (5) మహాసత్యాల్లో నాలుగు దుఃఖాలను సూచించేదైతే, ఐదవది దుఃఖాల నుండి పరమానందాన్ని ప్రసాదించేది.

ఋషి పతంజలి "అష్టాంగయోగ్" అని పిలవబడే రాజయోగ్‌లో "యోగ్" ప్రారంభిస్తూనే "అత్యంత దుఃఖ నివృత్తి, పరమానంద ప్రాప్తి" అనే ఈ **5వ మహాసత్యాన్ని** మానవాళికి అందించారు. ఈ రాజయోగ ప్రస్థావన వ్యాస విరచిత కూర్మ పురాణం 10వ భాగంలో ఉంది. దుఃఖాలకు కారణం - "కోరికలు, అవిద్య, కామకర్మ" అనే శ్రీశంకరుల బోధ గుర్తు చేసుకుందాం. ఈ అవిద్య వలననే ఈ ప్రపంచంలో నిత్య, అనిత్య జ్ఞానాన్ని కోల్పోయి, అనిత్యము, అశాశ్వతము అయిన వాటితో కూడి, మోహంతో నాలుగు విధాలైన దుఃఖాలను పొందు చున్నాము.

"మాయాజగత్" అని తాత్వికులు అంటారు, పారలౌకిక జ్ఞానం కలవారు దానిని విశ్వసిస్తారు... కాని లౌకిక వ్యక్తి (ప్రాపంచిక జీవనం గడిపే మానవుడు) మాయాజగత్ అంటే నమ్మడు. కారణం తనకు అన్నీ కనిపిస్తుందని, వినిపిస్తుందని, అనిపిస్తుందని ప్రగాఢంగా నమ్మటమే కాదు, జగత్‌మిథ్యం. ఇది మాయాజగత్తు అన్న వాటిని ఖండిస్తాడు. కాని అలనాటి ఋషులే కాదు, నిన్న మొన్నటి గౌతమబుద్ధుడు, శ్రీఆదిశంకరులు, మొదలుకొని, నిన్నటి శ్రీరామకృష్ణ పరమహంస, స్వామి వివేకానందుల వరకు ఇదే విషయాన్ని ప్రబోధించారు. ఈ జగత్తు మాయా మోహాలతో నిండినదని, ఇది మిథ్య అని, మన దివ్య గురుదేవులు కూడా ఈ స్థితిని ఎలా అధిగమించాలో మన సాధన ద్వారా ఎలా సాక్షాత్కార మార్గంలో పయనించాలో సహజమార్గ సాధనా విధానం (ప్రార్ధన, ధ్యానం, దశ నియమపాలన, నిర్మోహత్వం పాటించే అభ్యాసీ పాత్రలోని ప్రాథమిక విషయాలు) ద్వారా ఈ మానవజీవితాన్ని ఎలా సాఫల్యం చేసుకోవాలో తెలిపారు. ఈ క్రమంలోనే మనకు ఈ ప్రపంచంలోని "5 మహాసత్యాలు" గోచరమవుతాయి.

ఆయా కాలాల్లోని మహాత్ములు సవివరంగా గుర్తించి, గ్రహించి, తమ తోటివారికి ప్రబలంగా బోధించారు. ఇందులో బుద్ధ భగవానుని బోధలు ప్రపంచానికి కనువిప్పను కలిగించాయి. కాశ్యప రాజకుమారుడైన సిద్ధార్థుడు తన రాజ్యంలో రథంపై వెళుతూ ఈ 5 మహాసత్యాలను దర్శించాడు. దీనినే శ్రీశంకరులు భజగోవిందం పాటలో వివరించడమే కాదు, మానవులారా! మేల్కొండని... జన్మదుఃఖం, జరాదుఃఖమనే ఒక హెచ్చరికను తత్త్వం ద్వారా అందించారు. ఆశ్చర్యమేమిటంటే పై 5 మహాసత్యాలు ఈనాటికీ సమాజాన్ని ఏలుతున్నా మాయామోహంలోని మానవుడు, స్వార్ధపరత్వం, బంధుప్రీతి, ఇంద్రియ సుఖలోలత్వం, ధన, జన, యవ్వన గర్వం వలన ఈ 5 మహా సత్యాలను గుర్తించలేకపోతున్నాము.

**(1) జన్మదుఃఖం :** మనం పుట్టినపుడు తల్లిగర్భంలోని ప్రసవ సమయంలోని బాధ, దుఃఖం, మనకు తెలియక పోవడమే. కానీ మనం జీవితాంతం ఎంతోమంది పిల్లలు పుట్టడం అతి చిన్న వయసులోనే మరణించడం, రోగాల పాలవడం లేదా అనాథలుగా మిగిలిపోవడం చూస్తూనే ఉన్నాం.

**(2) జరాదుఃఖం (ముసలితనం) :** ఎవరికైనా దుఃఖ కారకమే. ధనవంతునికి కొంతైతే, ధనహీనునకు కొండంత అనుకునేరు. బాధ బాధే కదా.

**(3) రోగ దుఃఖం :** కరోనాతో మనలో చాలామందికి అర్థమై ఉంటుంది రోగదుఃఖం అంటే ఏమిటో. జీవితంలో యవ్వన దశ దాటక ముందు నుండే రోగదుఃఖం ప్రారంభం అయి, మరణం వరకు కొనసాగే పరిస్థితి.

**(4) మరణ దుఃఖం :** ఇది జన్మించిన ప్రతి వానికీ జన్మతోనే మరణం ధృవీకరింపబడుతుంది. వార్ధక్యములో తప్పక అనుభవించే ఒక మహా దుఃఖం.

# ఆధ్యాత్మిక సాధన - ఆవశ్యకత

**మానవునిలోని పశుతత్వం నుండి మానవత్వము, ఆపై మాధవునిగా మార్చేదే ధ్యాన సాధన**

భగవంతుడు నీలో దాగి, నిన్ను బహిర్గతం చేశాడు. నీవు (అతనిలో దాగి) భగవంతుణ్ణి బహిర్గతం చెయ్యి. అదే నిజమైన సాధన. - గురువు

మానవుడు బుద్ధిజీవిగా, ఆధునిక విజ్ఞానవేత్తలు పేర్కొంటే, అనాదిగా భారతదేశంలోని శాస్త్రాలు, ఋషులు, అన్ని జన్మలలోనూ మానవజన్మ ఉత్తమమైనదిగా, 84 లక్షల జన్మల (అనంతరం అనగా క్రిమి కీటకాదులు, జంతువుల యోనుల గుండా పయనించిన) తరువాత మాత్రమే ఈ మానవజన్మ ప్రసాదించబడుతుందని తెలిపారు. ఎందుకంటే మానవునికి మాత్రమే "విచక్షణా జ్ఞానం (మంచి, చెడులు) ప్రసాదించ బడుతుంది. అనగా సత్యాన్ని మాత్రమే గ్రహించి సదా సత్యము, నిత్యమూ అయిన భగవంతుని చేరాలనేదే మానవజన్మ యొక్క పరమార్థం. కాని ఈ జన్మలో కూడా, తన పూర్వజన్మలలో వలే జీవితాన్ని ఆహార సంపాదన కోసమో! సంతానోత్పత్తి కోసమో! శత్రువులను వేటాడడానికో లేక వారికి భయపడో జీవితకాలాన్ని వ్యర్థం చేయరాదు. మానవజన్మ లక్ష్యం ఆత్మసాక్షాత్కారం అని గ్రహించి, ఆ దిశగా తన ప్రయత్నం చేసినట్లయిన, అతనికి భగవంతుని 'కృప' వలన సద్గురువు (సాధనాక్రమం) లభించి, జన్మధన్యం అవుతుంది. అలాకాని ఎడల, తిరిగి ఈ జనన, మరణ చక్రంలో చిక్కుకొని మరల మరలా పుట్టడం, చావడం (అందునా ఏ జంతువుగానో, క్రిమికీటకాదులుగానో) అనేది అనివార్యం.

మనిషి జన్మ లభించినా చాలామంది వారి పూర్వజన్మల సంస్కార బలము వలన (సంస్కార వలయాలే జన్మకారకాలు) మానవుడు పశుప్రాయుడుగా పశుప్రవృత్తులు కల్గి ఉండటం మనం ఈ సమాజంలో నిత్యమూ గమనిస్తుంటాం. కాని ఈ ఆధ్యాత్మిక సాధన ద్వారా "భగవత్ కృపను పొంది, మానవుడు పశుత్వము నుండి, మానవత్వమును పొంది దైవత్వమును చేరుకోవటమే ఈ సాధన లక్ష్యము" ఇది ఎలా సాధ్యం?

మానవుడు తాను ఈ ప్రాపంచిక విషయ భోగాల నుండి ఆకర్షణల నుండి మరలి, భగవంతునికి తన మనస్సునూ, హృదయాన్ని అంకితం చేస్తే చాలు. కాని అది అంత సులభమైనదా? అని చాలామంది ప్రశ్నిస్తారు. మరికొందరు ఈ సంసారిక జీవనం నుండి, సమాజం నుండి దూరంగా ఏ నిర్జన ప్రదేశాలకో, అరణ్యాలకో, హిమాలయాలకో లేక ఆశ్రమాలకో వెళ్లిపోవాలా? అని ప్రశ్నిస్తారు. కాని ఇవేమీ 'భగవత్ సాక్షాత్కారానికి', 'ఆధ్యాత్మిక సాధన'కు సరియైన పద్ధతులు కావు.

మానవుడు ఈ ప్రపంచంలో తన సంసార జీవితం సాగిస్తూ, వాటిపై ఎటువంటి మోహము (బంధము) పెంచుకోకుండా ఉండగల్గడమే. అంటే భార్య, పిల్లలు, భవంతులు, ధనం, వాస్తు వాహనములు అన్నీ కల్గి ఉండి కూడా వాటిలో చిక్కుకోకుండా ఉండాలి. అది ఎలా? నీటిలో (సముద్రం) పడవ వుండవచ్చు. కాని పడవలో (సముద్రం) నీరు వుండరాదు.పడవలో నీరు చేరితే పడవ ఎలా మునుగుతుందో అటులనే మనిషి సంసారంలో ఉండవచ్చు. కానీ మనిషిలో సంసారం ఉండరాదు. ఈ ప్రపంచంలో ఎందరో ఆధ్యాత్మిక పురుషులే కాదు, అవతార పురుషులైన శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, సప్త ఋషులు అందరూ సంసారులుగానే జీవించారు.

భగవంతుడు మనకు ప్రసాదించిన వాటిని విచక్షణా జ్ఞానంతో గుర్తెరిగి అనుభవించాలి. అవి నీ సొంతం కావు. భగవంతునివి అని భావించాలి. నీవు నీ కర్తవ్యాన్ని పాటిస్తూ జీవితాన్ని గడుపు నీ మనస్సును మాత్రం ఒక్క భగవంతునిపై నిలుపు; అప్పుడు నీలో ప్రాపంచిక కోరికల హోరు తగ్గుతుంది. నీలో ఇక ఆకర్షణ, వికర్షణలకు, ఇష్టత, అయిష్టతలకు హద్దులు సమసిపోతాయి. నీవు సత్యతత్వాన్ని కోరుకుంటావు. ఇది 'వైరాగ్యాని'కి అంకురార్పణ. అప్పుడు నీలో ఇక కొత్త సంస్కారాలు ఏర్పడటం మెల్లగా తగ్గుముఖం పట్టి, పూర్తిగా ఆగిపోతాయి.

**మానవుడు తాను అజ్ఞానంతో (ఆత్మజ్ఞానం లేకుండా) చేసే ప్రతీ కర్మ అది సంతోషాన్ని కల్గించేది అయినా సత్కర్మ అయినా అయి ఉండవచ్చు, లేక బాధను కలిగించేది అయినా చెడుకర్మ అయినా కావచ్చును. ఈ రెండు దశలూ కూడా మనలో సంస్కారాలను ఏర్పరుస్తాయి. దానిద్వారా 'బంధనాలు' (జన్మలు) ఏర్పడతాయి. అది ఎలా అంటే ఒక వ్యక్తికి ఇనుప సంకెళ్లు తొడిగితే అతడు బంధించబడ్డాడని అంటారు. మరి బంగారు సంకెళ్లు తొడిగితే ఇదీ బంధనమే కాబట్టి మానవుడు తాను**

**ప్రపంచంలో సుఖదుఃఖాలు, పాపపుణ్యాలు రెండింటి ద్వారా మరలా బంధనాలకు లోనౌతాడు. సంస్కార వలలో పడి జనన మరణ చక్రంలో తిరుగుతుంటాడు.**

పైన వివరించిన వైరాగ్యస్థితి జన్మరాహిత్యానికి తొలిమెట్టు. ఇది ఎలా సాధ్యం? చాలా సరళమైన విధానం. నీ మనస్సును దైవానికి అనుగుణంగా మార్చాలి. అంటే అర్థం మనస్సును అదుపు చెయ్యటమో, బంధించటమో కాదు. నీ మనస్సును అంతర్ముఖం చేసి ఆత్మకు చేరువగా తీసుకొని వెళ్లటం. మనస్సును ప్రపంచం వైపు మరలించే వాడు లౌకికుడు అవుతాడు. మనస్సును ఆత్మకు చేరువగా తేగల్గినవాడు ఆధ్యాత్మికుడు అవుతాడు.

మనస్సును అంతర్ముఖం చేయడం ఎలా? **దీనికి ఏకైక సాధనము 'ధ్యానం'.** ఈ ధ్యానం సద్గురువు కృపవలననే సాధ్యమవుతుంది. ఈ జన్మలోనే ఆత్మ సాక్షాత్కారాన్ని ఇవ్వగలడు. అంతేగాని పుస్తకాలు, శాస్త్రాలు, వేద వేదాంగాలు చదవడం వలన భగవంతుడు లభ్యంకాడు. శ్రీ ఆది శంకరాచార్యులు తన వివేక చూడామణిలో ఇలా ప్రస్తావించారు. **"పుస్తకాలు (గ్రంథపఠనం) చదవడం ద్వారా భగవత్ సాక్షాత్కారం కలుగదు. భగవత్ సాక్షాత్కారం అయిన పిదప పుస్తకాలతో పనిలేదు".** ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే ప్రజలు అందునా జ్ఞాన సముపార్జనాపరులు. భగవంతుని తెలుసుకునే ప్రయత్నంలో వారి జీవితకాలం అంతా వెచ్చిస్తారు.

**భగవంతుని తెల్సుకోవడం ఏమిటి?**

భగవంతుని, అతని తత్వాన్ని ఎన్నటికీ ఎవ్వరూ పూర్తిగా తెలుసుకోలేరు. కానీ భగవంతుని మనం పొందగలం, (ఉదా॥ మనం రోగం నుండి విముక్తి కోసం యాంటీ బయాటిక్ మాత్ర వేసుకోవడానికి ముందుగా ఆ మందు కెమికల్ తయారీ తెలుసుకోవడానికి ప్రయత్నిస్తే అది చాలా కాలం పడుతుంది. కానీ, ఆ మాత్ర వేసుకుంటే జబ్బు కొన్ని గంటలలోనే తగ్గిపోతుంది కదా!) అలా పొందడానికి మనం సాధన చెయ్యాలి. అప్పుడే అతనిని మనం మరెక్కడో కాదు మన హృదయంలోనే అతి తక్కువ సమయంలోనే పొందగలం.కానీ, మానవులు అలా కాకుండా అనేక మంత్రాలు, యోగాలు, శాస్త్రాలు చదివి, దానిని అర్థంచేసుకొని, అనగా వేమన పద్యంలో ''చదివి చదివి చావంగనేల'' అన్నట్లుగా విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారు.

మానవునికి భగవంతుడంటే భయం ఎక్కువ, భక్తి తక్కువ అనేది విదితమే. అందుకే ఎవరిని పూజించకపోతే ఏమౌతుందోనని, వారంలో ఒక్కొక్కరోజు ఒక్కొక్క దేవుడిని, విగ్రహాలను, బాబాలను, దేవతలను పూజిస్తుంటారు. అంటే భగవంతుడు సృష్టించిన దేవీదేవతలను (వీరు మానవులకు, ఈ సృష్టికి సేవలు చేయడానికి పరమాత్మ నియమించినవారు) పూజిస్తున్నాము. **అంటే సృష్టికర్తను విడిచి, అతని సృష్టిని పూజిస్తున్నాము. ఇది ఎంతటి మూఢత్వము!**

ఈ భగవత్ పూజ అనేది కూడా మానవుడు తన స్వార్ధ చింతనతో, ప్రాపంచిక కోర్కెలు తీర్చుకోవడానికి భగవంతుడిని ఒక అద్భుత శక్తిగా ఊహించుకొని, ఆ భగవంతుడు తన సృష్టిద్వారా మనకు ప్రసాదించిన పదార్థాలనో, వస్తువులనో, జంతువులనో నైవేద్యంగా సమర్పించడం లేక మానవుడు సృష్టించిన ధనాన్ని ఇచ్చే లాభం పొందడానికి ప్రయత్నించడం ఎంత హాస్యాస్పదం. నిజానికి భగవంతునికి సమర్పించవలసింది **తన 'పవిత్రమైన హృదయమే'.**

మన సూక్ష్మ, భౌతిక శరీరము నిజానికి మన ఆత్మ చుట్టూ ఏర్పడిన అనేక సూక్ష్మ మరియు స్థూలత్వపు పొరల (సంస్కారముల) వల్ల కలిగినదే. కానీ మన ఆత్మ మాత్రము పరమాత్మలో ఒక అంశ (భాగము).

ఈ సంస్కారాల పొరల వలన (ఆత్మ) పట్టుపురుగు తనచుట్టూ ఏర్పరచుకున్న గూడులో ఎలా బందీ అయిపోతుందో ఆ విధంగానే మన ఆత్మ బందీ అయిపోవడం వలన మనం ఆత్మశక్తిని పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నాము. ఈ కారణంగా శరీరమే మనం అనే స్థితికి దిగజారిపోయి ఈ జనన, మరణ చక్రాల నుండి తప్పించు కోలేకపోతున్నాము.

భగవంతుడు ఏ ఒక్క మతంలోనో, జాతిలోనో, కులంలోనో లేక విగ్రహాలలోనో, ఒక నిర్ణీత ప్రదేశంలోనో లభించేవాడు కాడు. అది కొందరు అవగాహనా లోపంతో, శాస్త్రాలు చదివి ఏర్పరచుకున్న భావము. **భగవంతుడు నిర్గుణుడు కాడు, సగుణుడుకాడు, సాకారుడు కాడు, నిరాకారుడు కాడు, ఈ రెండింటికీ అతీతుడు.** మనం చూసే ఆకాశం సాకారమా (నిజమా) నిరాకారమా (నిజంకాదా) రెండూ కాదని మీకు తెల్సు.

నేలపై పడిన ఒక సూదిని పైకి లేవనెత్తడానికి ఒక పెద్ద యంత్రాన్ని (క్రేన్) వుపయోగిస్తే ఎంత ఫలితమిస్తుందో (ప్రస్తుతం ప్రజలు భగవంతుడికోసం చేసే ప్రయత్నాలు, శాస్త్రాలు చదివి వాక్చాతుర్యంతో గురువులుగా చెలామణి అవుతున్న వారి సాధనా విధానాలను పాటించడం ద్వారా ఫలితాలను పొందలేకపోతున్నారు) అదే సూదిని మన చేతివేళ్లతో సులభంగా పైకి తీయవచ్చు. ఈ విధంగా (సరళుడు) సూక్ష్మస్వరూపుడు అయిన భగవంతుని పొందడానికి ఎంచుకునే సాధన (ఆధ్యాత్మిక మార్గం) కూడా అతి సూక్ష్మమైనదిగా, (సరళమైనది), సహజమైనదిగా ఉండాలి.

మనం ఆధ్యాత్మిక 'సాధనద్వారా' దైవకృపకు పాత్రులమై అతనిని చేరుకోగలమనేది సత్యం. ఆ దైవకృప ఎక్కడ లభిస్తుంది? భగవత్ కృప (శక్తి) ఈ సృష్టి అంతటా వ్యాపించిఉన్నది. ఈ శక్తి ఆధారంగానే అండ, పిండ, బ్రహ్మాండం అంతా సృష్టి, స్థితి, లయం అవుతున్నాయి. ఈ మూల శక్తి సహాయంతోనే మానవుడు ఆ పరమాత్మను చేరగలడు. కాని ఆ శక్తిని నేరుగా గ్రహించి తద్వారా తన ఆత్మ చుట్టూ ఉన్న పొరలను (సంస్కారాలను) దగ్ధం చేసుకునే స్థితిలో ఈనాటి మానవులు లేరు. వీరు శరీరమే తానని నైతిక విలువలను కోల్పోయి, ప్రాపంచిక విషయాలపై మోజు పెంచుకొని ఆధ్యాత్మిక శూన్యతతో మనిషి పతనావస్థలో ఉన్నాడు. ఇలాంటి దుర్దశలో భగవత్ సాక్షాత్కారాన్ని పొందిన మహాను భావుడు 'సమర్థ సద్గురువు' సహాయంతో ఆ దైవకృపను సాధకుని హృదయంలోనికి మరలించి, ఆధ్యాత్మిక రంగంలో ఉన్నత స్థితుల వైపు ప్రయాణం చేయించగల మహాత్ముడు. అతను రూపొందించిన సాధనాపద్ధతి యొక్క ఆవశ్యకత మానవాళికి ఎంతో అవసరం. దీనినే మన పురాతన రాజయోగసాధనా పద్ధతిలో "ప్రాణాహుతి"గా పేర్కొన్నారు. ఈ ప్రక్రియను అర్థం చేసుకోవడానికి ఈ క్రింది ఉదాహరణను గ్రహించండి.

దైవకృప సృష్టి అంతా ఎలా వ్యాపించి ఉంటుందంటే సూర్యుని కిరణాలు భూమిపై సమానంగా వ్యాపిస్తాయి. కాని ఎవరైనా ఒక (భూతద్దాన్ని) సమర్థవంతమైన కటకాన్ని సూర్యరశ్మికి ఎదురుగా ఉంచి దాని ద్వారా ఆ సూర్యకిరణాలను దూది లేక కాగితంపైనో ప్రసరింపచేసినట్లైతే, అది కాలిపోతుంది. మామూలుగా ఉన్న సూర్యకిరణాలు సమస్త చరాచర సృష్టికి సహాయకారి. అవే కేంద్రీకృతం అయినట్లయితే దానిశక్తి అద్భుతాన్ని సృష్టిస్తుంది కదా! ఆ విధంగానే సమర్థ సద్గురువు అతడు నిర్దేశించిన సాధనా మార్గం సాధకుని హృదయంలోనికి దైవకృపను (గురువు ప్రాణాహుతి ప్రసారం ద్వారా) ప్రసరింప చేసి అతని సమస్త సంస్కారాల నుండి విముక్తుని గావించి, ఈ జనన, మరణ చక్రం నుండి విముక్తుని గావించడమే కాకుండా, భగవత్ సాక్షాత్కారంవైపు నడిపిస్తుంది.

సద్గురువు సహాయం లేనిదే భగవత్ సాక్షాత్కారం కాదు. ఒక ఆధ్యాత్మిక పురుషుడు ఇలా వచిస్తాడు **"గురువు–గోవిందుడు (భగవంతుడు) నా యెదుట ప్రత్యక్షమైతే ముందుగా నేను నా గురువుకే నమస్కరిస్తా"**నని. ఎందువలననగా ఆ గోవిందుణ్ణి (భగవంతుడిని) నేను గుర్తించలేను. నా గురువు ఆ శక్తిని నాకు ప్రసాదించేవరకు నేను భగవంతుణ్ణి తెలుసుకోలేను అనేది దీని అర్థము.

**స్పిరిట్యువల్ లైఫ్ సొసైటీ** (సంస్థ) వ్యవస్థాపకులైన సమర్థ సద్గురు శ్రీ రాంచంద్రజీ (బాబూజీ) దైవ సాక్షాత్కారం కోసం సరళమైన సాధన కోసం తపించే వారి కొరకై అందించే మార్గము "సహజమార్గము". ఇది మానవాళికి అతను అందించిన వరం. ఇది అతి పురాతనమైన రాజయోగ సాధనా విధానం. దీని ప్రభావాన్ని సాధకుడు అతి తక్కువ వ్యవధిలోనే తన హృదయంలో గ్రహించగలడు.

**స్పిరిట్యువల్ లైఫ్ సొసైటీ** (సంస్థ) మరియు సహజమార్గం గురించి పూర్తి వివరాలు మా గురుదేవులు నేరుగా వచించినది మీరు ముందు పేజీలలో చదువబోతారు.

**బాబూజీ దివ్య సంకల్పం అయిన సహజమార్గ సాధనా పద్ధతిని** మేము ప్రచార సాధనాల ద్వారా, సెమినార్‌లు, మీటింగ్‌ల ద్వారా ప్రజల ముందు ఉంచి, వారికి మన భారతీయ ఋషి సాంప్రదాయ రాజయోగ ధ్యాన సాధనను అందించే ఈ చిన్న ప్రయత్నమే ఈ పుస్తకం. నిజమైన ఆర్తి, భగవంతుని పొందాలనే తపన ఉన్నవాళ్లు దీనివైపు ఆకర్షితులవుతారు అనేది మా గురుదేవుల ఉద్దేశ్యం.

ఈనాటి మానవుని ఆధునిక జీవనసరళి – ప్రాపంచిక ఆలోచనా సరళి... ఆచరణ, మన జీవనగతి విధానాలే – కృత్రిమ జీవన విధానానికి నాంది పలికింది. దీని ప్రభావం వలన మానవజీవితం – నిరాశ – నిస్పృహ – అశాంతి, నైతిక విలువలు లేకపోవుట,

చిన్న చిన్న విషయాలకు కూడా కలత, ఆవేదన చెందడం, అపమార్గాన పయనించైనా సరే సత్వర ఫలితాలు పొందాలని చూస్తున్నాడే కాని, మంచి మార్గంలో శాశ్వత ఫలితాలు పొందాలనే ఆలోచన కల్గడం లేదు. ఇందుమూలంగా మానవజీవితం శాంతిపథం నుండి శాపగ్రస్తంగా మారింది. మానవ జీవితంలో వివిధ అంశాలు అయిన సంసారిక జీవితం... వ్యక్తిగత జీవితం... వ్యవహారిక (ఉద్యోగ, వ్యాపారం) జీవితాలు దేనికదే విడివిడిగా మనగలుగుతున్నాయి. కాని, ఒక్కటిగా మనలేకపోతున్నాయి. ఇందుకు కారణం పరిపూర్ణత లేకపోవటం. మనిషి తనకు నచ్చిన అన్నింటివైపు మొగ్గు చూపుటవలన, మిగిలిన ముఖ్యమైన జీవన అంశాలు తమ ప్రాధాన్యత కోల్పోయి మనిషి బ్రతుకు భారంగా సాగిస్తున్నాడే కాని పరిపూర్ణ మానవునిగా జీవించలేకపపోతున్నాడు. ఇక్కడ బ్రతకడం వేరు – జీవించడం వేరు అని గ్రహించగలరు.

అలవాట్లు, కోరికలు (అవసరాలు కావు) అత్యాశలు (ఆశలు కాదు) వ్యామోహం, ఉద్రేక ప్రవర్తన (దురావేశం) చెడు లేక అపమార్గమైన (నెగెటివ్) ఆలోచనలు, అహంకారం, దురాభిమానం మరియు అసూయ, రాగద్వేషాలు అనైతికమైన ప్రవర్తన మానవుని – శాంతి నుండి – శాపగ్రస్త స్థితికి చేర్చింది.

ఈనాటి ఆధునిక మానవుడు తనచుట్టూ వున్న సమాజం మరియు పరిసరాల ప్రభావం వలన చెడు అలవాట్లకు లోనై నైతికంగా, సాంస్కృతికంగా పతనావస్థకు చేరుకున్నాడు. దీని కారణంగా మనిషి తన జీవితంపై తనకు నిజమైన అవగాహన కలిగి వుండకపోవడం కారణం. తాను చేసే పనిపై ఏకాగ్రత లేకపోవడం, స్నేహితులు, హితులు, కుటుంబంపై ప్రేమానురాగాలు లేని బంధనాలు కలిగి వుండడం దీనికి కారణం. ఇవన్నీ అతనిని కలవరం అసహనానికి గురిచేసి... తన తోటి వారితో మంచి సంబంధ బాంధవ్యాలు కలిగి వుండలేని స్థితికి చేరుకున్నారు. దీని ఫలితమే మన చుట్టూ వున్న వారి నుండి సహాయం పొందడానికి బదులు – సహాయ నిరాకరణ ఎదుర్కొంటున్నాడు.

దీని ప్రభావం వలన మనిషి శారీరక, మానసిక ఉద్రిక్తలకు, వేదనకు గురికావడం తదనంతరం బి.పి. (రక్తపోటు) చక్కెరవ్యాధి (డయాబెటీస్) నిద్రలేమి, అతి ఉద్రిక్తత, ఉన్మాదము, మెదడు చిట్లుట (బ్రెయిన్ హేమరేజ్) మరియు గుండెపోటు మొదలగు అంతంలేని వ్యాధుల చిట్టాను తనలోనికి ఆహ్వానిస్తూ డాక్టర్ల వద్దకు పరుగుపెడుతున్నారు. మందులు బఠానీలు తిన్నట్లుగా వేసుకుంటున్నారు. ఓ మనిషి! ముందుగా వున్న వాస్తవాన్ని అర్థం చేసుకో. నీకు కావాల్సింది "మందులు" (ఔషధం) కాదు, మనశ్శాంతి... ఇది తెల్సుకోకపోతే కలుగుతుంది ముందు ముందు... ప్రమాదస్థితి. దీనికి సరియైన మందు (ఔషధం) సహజమార్గం, రాజయోగధ్యానం మరియు నిర్మలీకరణ పద్ధతులు. పూజ్య గురుదేవుల ప్రాణాహూతి ప్రక్రియ మానవాళికి ఈ సంస్థ అందిస్తున్న దివ్యవరం. దీనికి మానవాళి బాబూజీకి సదా కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ప్రాణాహూతి శక్తి సహిత సాధన ద్వారా ఈ జన్మలోనే భగవత్ సాక్షాత్కారాన్ని పొందగలరని మన పూజ్య బాబూజీగారు తెలిపారు.

అనాదిగా మానవుడు తాను అప్పుడే పుట్టిన పసివాని ప్రశాంతతను పొందాలనే కోరిక కలిగి వుండేవాడు. ఈనాటి మానవుడు ఇందుకు వేరు కాదు కదా. మనిషి తాను తన దైనందిన జీవితంలోని ఆందోళనకు బదులుగా ప్రశాంతత పొందాలని తపిస్తుంటాడు.

"నీలో (బాహ్య) బయట ప్రశాంతత కావాలంటే లోపల (అంతః) ప్రశాంతత అవసరం. అంతః (లోపలి) ప్రశాంతత కావాలంటే బాహ్య ప్రశాంతత లేకుండా అది సాధ్యం కాదు. ప్రశాంతత పొందాలంటే నీవు ప్రార్థన, ధ్యానయోగాన్ని ఆశ్రయించక తప్పదు. అప్పుడే అది సాధ్యపడుతుంది". – గాంధీజీ

ఈ చిన్ని పుస్తకం చదివిన వారెవరైనా తన జీవితలక్ష్యం భగవత్ సాక్షాత్కారంగా భావించి సాధన చేసి ఆధ్యాత్మిక పథంలో పయనించడానికి మనసా,వాచా, కర్మణా ప్రయత్నిస్తే మా ఈ ప్రయత్నం ఫలించినట్లే.


సమీకరణ మరియు అనువాదము

**ఎస్. ఆర్. మూర్తి**



ధ్యాన సాధన

వ్యక్తిత్వ వికాసం, ఏకాగ్రత, విజయపథం



పట్టుపురుగు తన చుట్టూ తానే తన దారాలతో గూడు అల్లుకొని అందులో చిక్కుకున్న చందమున మన ఆత్మ జన్మ జన్మల సంస్కారములతో కప్పబడుట వలన హీనస్థితిలోనికి దిగజారి పోయినది. ఈ ధ్యాన సాధనతో మనం ఆ గూడును చీల్చుకొని ముక్తిమార్గములో ప్రయాణించగలము.





పక్షి తన రెండు రెక్కలతో ఏ విధంగా ఆకాశంలో ఎగురగలదో సహజమార్గ ధ్యాన సాధకుడు ఆధ్యాత్మికత అనే ఒకరెక్క మరియు ప్రాపంచికత రెండవ రెక్క సహాయంతో ఉన్నత స్థితులను భూలోకంలో ఉంటూనే బ్రహ్మలోక స్థితిని పొందగలడు.

✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧ **ధ్యానం ఎందుకు?** ✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧



**ఆధ్యాత్మిక జీవనమే నిజమైన మానవ జీవనము.**

**మానవజన్మ గొప్పతనాన్ని ఋషులీవిధంగా విశదీకరించారు.**

"పశూనాం నరజన్మ దుర్లభం".

**(పశుజాతి జన్మలన్నింటిలోనూ మానవజన్మ దొరకనిది, శ్రేష్ఠమైనది)**



84 లక్షల జీవరాశులుగా "జీవుడు" కోటానుకోట్ల యోనుల గుండా పయనించి, "భగవత్ కృప " వలన మానవజన్మ లభిస్తుందని భారతీయ సంస్కృతేగాక, ప్రపంచంలో అతి ప్రాచీనమైన అన్ని మతసాంప్రదాయాలు ఏకగ్రీవంగా ఒప్పుకుంటున్నాయి.

జీవులకు అతి దుర్లభమైనది మరియు అత్యున్నతమైనది "3 వరదాయకాలు". అవి.

**1. అత్యున్నతమైన మానవజన్మ 2. భగవంతుని పొందాలనే తపన (కోరిక)**

**3. పై (2వ దానిని) అనగా భగవంతుని చేరడానికి సహాయపడే సద్గురు సాన్నిధ్యం**



**ధ్యానం ఆధ్యాత్మికతకు పునాది** -బాబూజీ

**అథయోగాను శాసనమ్** -ఋషి పతంజలి

యోగాచరణ మానవుని కర్తవ్యం (ఇది శాసనం లాంటిది)



**ధ్యానశక్తి నీకు సమస్తమూ చేకూర్చగలదు**

-స్వామి వివేకానంద





**ధ్యానశక్తి జీవిత సమస్యలకు ఏకైక పరిష్కారము**

స్వార్థచింతన, విషయ, వస్తు మోహంతో మానవుడు ఆర్తితోనో, భయంతోనో, భక్తితోనో భగవంతుని పూజ, ఆరాధన, ఉపాసనల ద్వారా యజ్ఞ, మంత్ర, జప,తపాదుల ద్వారా ఆశ్రయించిన వారిలో కొద్దిమంది మాత్రమే భగవంతుని అనుగ్రహాన్ని పొందగలుగుతున్నారు. "అధికులు తాత్కాలికంగా బాధల నుండి నివారణ పొందుచున్నారే కాని, ఎవ్వరూ భగవత్ సాక్షాత్కారాన్ని పొందలేరు" అని వేదాంతం (ఉపనిషత్) భగవద్గీత మొ॥నవి వివరిస్తున్నాయి. భగవంతుని పొందడానికి అనుసరించే విధానమే "ఆధ్యాత్మికత". "ఆ జీవనమే ఆధ్యాత్మిక జీవనము".

మానవుని పశుతత్వం నుండి మానవత్వంలోనికి, తదుపరి దైవత్వంలోనికి చేర్చగలిగేది "ఆధ్యాత్మికత".

ఇందుకు ముఖ్యమైనది **(1) సత్ సాంగత్యము (2) సత్సంగం**

**1. సత్ సాంగత్యము :** "భగవంతుని కోరుకునే భక్తులతో సాంగత్యము. నీ పాద సేవయు, నీ పాదార్చకుల తోటి నెయ్యము" అన్న పోతనగారి పద్యము.

"సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వం। నిర్మోహత్వే నిశ్చలతత్వం నిశ్చలతత్వే జీవన్ముక్తి ॥" అని వచించిన శంకరాచార్యుల వచనము ఇచట ప్రస్తావించక తప్పదు. భగవత్ భక్తులతో మనం సన్నిహితంగా మెలగడం వలన వారి సత్ ప్రభావానికి మనం లోనవుతాము. వారి దివ్యగుణాలు మనకు అలవడుతాయి. గంధపు చెక్కను పట్టుకుంటే సుగంధం, నేలగన్నేరు పువ్వును పట్టుకుంటే దుర్గంధం వ్యాపిస్తుంది కదా. "యుక్తాహార విహారాదులు" అనే గీతావాక్యం దీనికి పుష్టినిస్తుంది. సత్ సాంగత్యం నిన్ను సత్సంగానకు దారి చూపుతుంది.

**2. సత్సంగము :** సత్ అనగా సత్యము. పరమాత్మ. సంగమము అనగా కలయిక. భగవంతునికతో సంబంధం కలిగించేదే సత్సంగం.



**మన నిత్య దైవ ఆరాధనా పద్ధతులు :** హొటల్‌లో చిత్రాలుగా చూపించే ఇడ్లీ, వడ, దోశ, అరటి ఆకులో భోజనం చూసి ఆనందిస్తాం, నోరూరుతుంది. కాని చూసినంత మాత్రాన ఆకలి తీరదు. తిన్నవాడికే ఆకలి తీరుతుంది. అలానే ఒక ఇమేజ్ (విగ్రహం) చూసి, మనలో భక్తి పారవశ్యం, దైవభావన కలుగుతుంది కానీ, దైవ సాక్షాత్కారం కలుగదు కదా!



**మరి మనమెందుకు జీవితాంతం దేవుని విగ్రహం / ఫొటోతో జీవనయాత్ర చేస్తున్నాము?**
**నిజమైన పరమాత్మ కోసం ఎందుకు తపించుట లేదు??**

**ప్రాపంచిక మోహం :** ఒక చిన్నపిల్లవాడు (8 నెలలు - సం.) తన అమ్మ / నాన్న ఇచ్చిన అన్ని రకాల బొమ్మలతో నిర్లిప్తంగా ఆడుకుంటాడు. ఎందుకంటే అందులో వాడికి విమానం / రైలు / ఏనుగు మొ॥ ఏమిటో తెలియదు. వచ్చిన వారినందరినీ చూస్తాడు. వాడి దృష్టి అమ్మవైపే ఉంటుంది. అమ్మ వచ్చి ఎత్తుకుంటానని చేతులు చాపితే బొమ్మలు వదిలి అమ్మను చేరుతాడు





అదే పిల్ల (3 సం॥లు) పెద్దదైన తరువాత బొమ్మలు వదిలి అమ్మదగ్గరకు రాదు. ఎందుకంటే అప్పటికే అమ్మకంటే బొమ్మే ప్రియమైనదిగా మారిపోతుంది. ఇదే మోహము. ఇది వయసు పెరుగుతున్న కొలది ప్రపంచంలో అన్ని వస్తు / విషయ / వ్యక్తుల పట్ల ఈ మోహం తెంచుకోలేనంతగా పెరిగిపోతుంది.

మనం ఆధ్యాత్మిక జీవనంలో సత్సంగాత్యము, సత్సంగము, ధ్యాన సాదన ద్వారా తిరిగి
(ఈ ప్రపంచంలో నిర్మోహం గల చిన్న పిల్లవాడిలా కుటుంబ / వస్తువాహనాలతో మమేకం కాకుండా)
గురువు / భగవంతుడిని సులభంగా చేరుకోగలం.
పశుతత్వాన్ని పోగొట్టుకొని..... మానవత్వం నుండి ఆపై దైవత్వాన్ని పొందగలం.

*మరి మనం ఒక నిజాయితీతో కూడిన ప్రయత్నం చేద్దామా!*



**యువకులకు, విద్యార్థులకు స్వామి వివేకానంద సందేశం :**

దివ్యజ్ఞానం - ధ్యానం ద్వారా ప్రాప్తిస్తుంది. మనకు కావలసిన విద్య, శీలం నిర్మాణమైనది. మానసిక బలాన్ని పెంచేది, బుద్ధిని వికసింపచేసేది, తన కాళ్ళమీద తాను నిలబడేటట్లు మానవుని తీర్చిదిద్దేదై ఉండాలి.

**ఆధ్యాత్మికత దివ్యత్వంలో అంతమవుతుంది.**
**దివ్యత్వం పరతత్వ సారంలో లయమవుతుంది. విముక్తి**
**పొందిన మానవుడు పరతత్వానికి సన్నిహితుడవుతాడు.** -బాబూజీ

- ఎస్.ఆర్.మూర్తి -

# MEDIA COVERAGE

## BOBBILI :

### విద్యార్థులకు నైతికత, ఆధ్యాత్మికత అవసరం

### హృదయ విద్యతో సంస్కారవంతులుగా ఎదగాలి



### నైతిక విలువలు అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న మూర్తి

## CHIPURUPALLI :

### చిన్న తనం నుంచే వ్యక్తిత్వ వికాసం అవసరం



మాట్లాడుతున్న ఎస్.ఆర్.మూర్తి

### ఏకాగ్రతపై విద్యార్థులకు అవగాహన




## RANASTALAM :

### తల్లిదండ్రులదే బాధ్యత

రణస్థలం, న్యూస్‌టుడే: పిల్లలను సత్ప్రవర్తన దిశగా నడిపించే బాధ్యత తల్లిద్రండ్రులదే అని శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌మూర్తి అన్నారు. శనివారం మధ్యాహ్నం స్థానిక ట్వింకిల్ పాఠశాలలో పిల్లల పెంపకం, వారి చదువు, సత్ప్రవర్తనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలను సామాజిక మాధ్యమాల బారిన పడి వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చిన్నారులను ఏకాగ్రత, ధ్యానం, వ్యక్తిత్వ వికాసం సౌశీల్యత వైపు మళ్లించాలన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు సుజనా నాయుడు, ట్వింకిల్ పాఠశాల ప్రతినిధులు శ్రీనివాసరావు, ప్రభ తదితర్లు పాల్గొన్నారు.

### యోగసాధనతో ఏకాగ్రత




### యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



# Students, Youth Programme

On 6th January 2019 10 am - 1 pm at Sri Surya Vidyalayam, Bobbili












# Students, Youth Programme

On 5th January 2019, 5pm - 7 pm - at Abhyudaya School, Bobbili



STUDENTS IN MEDITATION @ Z.P. HIGH SCHOOL, BADANGI



STUDENTS IN MEDITATION @ SRI SURYA VIDYALAYA, BOBBILI



# Student, Youth & Parent Programme

## @ Raja R.S.R.K. Ranga Rao College, Bobbili



















# Monthly Spititual Bhandara at TTD Kalyana Mandapam

30th September 2018




Satsang



Chief Guest Sri V. Ramakrishna Babu garu
Hon'ble MLA, Visakha East



Satsang



Satsang

## Student, Youth & Parents Programme








Smt Neeraja, Principal, Bhavans School, Visalakshinagar



# Student, Youth & Parents Programme





JK Talent School Principal & Students





Hon'ble MLA Sri V. Ramakrishna Babu garu Addressing the Students

## Press Report



ఆధ్యాత్మిక జీవితంతో ఉన్నత శిఖరాలు



వ్యక్తిత్వ వికాసాన్ని తీర్చిదిద్దేదే 'హృదయవిద్య'



ఉచిత యోగాకు విశేష స్పందన



# *Student Progamme Rajahmundry*

## Smt. Boppana Savithramma High School, Hukumpeta, Rajahmundry






Chief Guest Sri Boppana Brahmaaji garu



Chief Guest Sri Boppana Brahmaaji garu



## Govt. Boys High School, Chipurupalli











# Student Progamme - Anakapalli

## Vidhyadhari Public School, Anakapalli

**Principal Smt.Y Malathi, MEO Sri D. Diwakar, Rtd. Head Master Sri P. Jagannadha Naidu**






## Vidhyadhari Public School, Anakapalli

**Principal Smt.Y Malathi,  MEO Sri D. Diwakar, Rtd. Head Master Sri P.Jagannadha Naidu**

















## Vidhyadhari Public School, Anakapalli

**Principal Smt.Y Malathi, MEO Sri D. Diwakar, Rtd. Head Master Sri P.Jagannadha Naidu**










# Sri Vivekananda English Medium Primary School, Kasimkota


**Principal Smt.Malla Sailaja garu, Correspondent Sri Malla Jagadeesh**
**High School Principal Sri Tirupati Rao, Chief Guest Dr.K.Vishnu Murthy**











## భారత విద్యా విధానం వేదకాలం నాటిది

అనకాపల్లి, అక్టోబరు 27: భారతీయ విద్యా విధానం వేద కాలం నాటిదని ఆధ్యాత్మిక జీవన సమాజం వ్యవస్థాపకుడు ఎస్ఆర్ మూర్తి అన్నారు. పట్టణంలోని ఓ పాఠశాలలో శనివారం భారతీయ విద్యా విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ విద్యా విధానంలో శ్రవణం, మననం, ధ్యానం ద్వారా నాలుగు వేదాలను గుర్తించుకొని చెప్పగలిగేవన్నారు. ధ్యానం ద్వారా వ్యక్తి ప్రవర్తనలో మార్పులు తీసుకు రావచ్చునని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో డి.దివాకర్, సంస్థ ప్రతినిధులు జయమూర్తి, విల్లూరి పెద్దమ్మనాయుడు, పట్నాల సతీష్, హరినాథ్, నాగేశ్వరరావు, యల్లపు శివ



మన అనకాపల్లి

## ధ్యానంతో వ్యక్తిత్వ వికాసం



అనకాపల్లి

### నేడు అవగాహన సదస్సు

# Meditation & Students, Youth Programme

@ GVMC Netaji PARK, Sector-1, MVP Colony. Vishakhapatnam-530 017















# Meditation & Students, Youth Programme

@ GVMC Netaji PARK, Sector-1, MVP Colony. Vishakhapatnam-530 017























# Student, Youth & Parent Programme



@ GVMC Park, Kommadi, Visakhapatnam





## Twinkle Kids Techno School, Ranastalam, Srikakulam Dist.











# REAL - EDUCATION - PERSONALITY

Strength is life, weakness is death. Strength is felicity, life eternal, immortal, weakness is constant strain and misery; weakness is death.

Be not afraid of anything. You will do marvellous work. The moment you fear, you are nobody. Be a Hero. Always say, "I have no fear". Tell this to everybody "Have no fear"

What we want are Western Science coupled with Vedanta, Brahmacharya as the guiding motto and also Shraddha and faith in one's own self.

We want that education by which character is formed, strength of mind is increased, the intellect is expanded and by which one can stand on one's own feet.

Teach yourselves, teach everyone, his real nature, call upon the sleeping soul and see how it awakes. Power will come, glory will come, goodness will come, purity will come and everything that is excellent will come, when this sleeping soul is roused to self-conscious activity.

God is present in every Jiva;
there is no other God besides that,
'Who serves Jiva, serves God indeed'.

To be good and to do good-
that is the whole of religion.

- Swami Vivekananda



# Students, Youth Programme

On 29th December 2018 4pm - 6 pm at Little Flowers School, Pendurthy












# Students, Youth Programme

On 29th December 2018 4pm - 6 pm at Little Flowers School, Pendurthy





















## Wonderful comparison between Education & Meditation


My education transformed me superficially, made me civilized,
My meditation transformed me deeply, made me realized.
My education gave me gold medals,
My meditation gave me golden moments.
My education gave me job eligibility,
My meditation gave me life flexibility.
My education fostered appreciation,
My meditation fostered introspection.
My education made me a good tax-payer,
My meditation answered my prayers.
My education sharpened my intelligence,
My meditation deepened my awareness.
My education stimulated my passion,
My meditation motivated my compassion.
My education made my job fruitful,
My meditation made my life grateful.
My education provoked competitiveness,
My meditation invoked inclusiveness.
My education inflated my ego,
My meditation allowed me to let go.
My education coloured my mind,
My meditation purified my mind.
My education pushed me outward,
My meditation pulled me inward.
My education made me who I am,
My meditation showed me who am I.
Educate to Meditate!

## జ్ఞానం కోసం ధ్యానం

చదువు పైపై మెరుగులు దిద్ది నాగరికత నేర్పితే,
ధ్యానం అంతర్గతంగా సత్యంవైపు పయునించేటట్లు చేస్తుంది.
చదువు బంగారు పతకము సాధించిపెడితే
ధ్యానం సువర్ణ అవకాశములు కల్పించింది.
చదువు ఉద్యోగ అర్హత అందిస్తే,
ధ్యానం జీవితంలో వెసులుబాటు అందించింది
చదువు ఉన్నతిని కల్పిస్తే,
ధ్యానం ఔన్నత్యమును వొసగింది
చదువు పన్నులు చెల్లించే స్థితికి నెడితే,
ధ్యానం నా అనుమానాలకు నివృత్తి కల్పించింది.
చదువు నా బుద్ధికి పదును పెడితే,
ధ్యానం నాలో అంతర్గత చైతన్యమును పెంచింది.
చదువు నా అభిరుచులకు మెరుగులు దిద్దితే,
ధ్యానం నాలో మంచి గుణాలను వృద్ధి పరిచింది
చదువు నా సాధికారతకు తోడ్పడితే
ధ్యానం నా జీవితానికి గొప్పదనం చేకూర్చింది
చదువు నాలో పోరాటపటిమను నింపితే,
ధ్యానం నాలో కలుపుకుపోయే తత్వాన్ని పెంపొందించింది
చదువు నాలో అహాన్ని పెంచితే,
ధ్యానం నా అహాన్ని త్రుంచి వేసింది.
చదువు బుద్ధి వికాసానికి తోడ్పడితే,
ధ్యానం బుద్ధి, మనస్సులను శుద్ధి పరిచింది
చదువు నన్ను బహిరంగంగా పెంపొందిస్తే
ధ్యానం నన్ను అంతర్ముఖుణ్ణి చేసింది
చదువు నన్ను ప్రపంచానికి తెలియచేస్తే
ధ్యానం నన్ను నాకు ఎవరో తెలిసేటట్లు చేసింది.

# భారతీయ జ్ఞానం - విజ్ఞానం

## Did you know ?



The flying machines of ancient India called Vimanas , operated out of Mercury vortex engines !

## Did you know ?




The Mahabharata is the first written document in the world to theorize the concept of cloning, test tube babies and surrogate mothers .

## Did you know ?



The presence of Navagraha idols at temples indicate that our ancestors had knowledge of the 9 planets in our solar system even before their discovery by modern science

## Did you know ?



Saree, a dress worn by women even in modern India, dates its origin to Indus Valley Civilization(2000 BC)

## Did you know ?





The Mahabharata is 10 times larger than the Greek epics . The Iliad and The Odyssey combined together .

## Did you know ?




The Vedas were preserved for more than 5,000 years without the help of printing technology . This was done by reciting and memorizing all the hymns through Guru-Shishya tradition .

## Did you know ?



The statue of Lord Muruga made from Navapashanam(9 poisons) by siddhar Bogar is said to cure all medical ailments .

## Did you know ?



Swami Vivekananda credits his extra ordinary memory power to prefect vow of Brahmacharya .

## Did you know ?




Rama Setu was passable on foot up to 15th century until storms deepened the channel in 1480 AD .